ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :208 22 సోమవారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

## రక్షణ రంగంలో భారత్ మరో ముందడుగు





- ఒకేసారి మూడు స్వదేశీ నౌకలను
- ప్రారంభించిన ప్రధాని మోదీ..

- కోల్‌కతాలో మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- దూనగిరి, సంశోధక్, అగ్రే నౌకలతో పెరగనున్న నావికాదళ సామర్థ్యం
- రక్షణ రంగంలో భారత్ కొనుగోలుదారుగా ఉండబోదని స్పష్టం చేసిన ప్రధాని

2 లో

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు.. రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు

- సోమవారం బసవతారకం ఆసుపత్రి రజతోత్సవాలు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు
- 25 ఏళ్లుగా క్యాన్సర్ రోగులకు నిరంతర సేవలు
- ఎన్టీఆర్ ఆశయాలను ఛైర్మన్‌గా కొనసాగిస్తున్న బాలకృష్ణ
- పేదలకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం

(ప్రజా వీక్షణం)

క్యాన్సర్ బాధితులకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం అందించాలన్న మహోన్నత లక్ష్యంతో ఏర్పాటైన బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది.

వివరాలు 2లో



## టీఎంసీకి భారీ షాక్.. 440 కోట్ల నిధులున్న బ్యాంకు ఖాతాలు స్తంభన

- టీఎంసీకి చెందిన రూ.440 కోట్ల నిధులున్న మూడు బ్యాంకు ఖాతాలు స్తంభన- తిరుగుబాటు ఎమ్మెల్యేల ఫిర్యాదుతో చర్యలు తీసుకున్న పోలీసులు
- నిధుల మూలాలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్న రెబల్ వర్గం- పార్టీలో చీలిక నేపథ్యంలో నిధుల కోసం రెండు వర్గాల మధ్య పోరు - ఇది రాజకీయ కుట్రేనని ఆరోపిస్తున్న టీఎంసీ అధికారిక వర్గాలు

(ప్రజా వీక్షణం)

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో పెను సంచలనం రేకెత్తిస్తూ.. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను అధికారులు స్తంభింపజేశారు.

వివరాలు 2లో



## కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు.. డ్రైవర్ అప్రమత్తతో 41 మంది సేఫ్

- కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దగ్ధమైన ఎలక్ట్రిక్ బస్సు

(ప్రజా వీక్షణం)



కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

వివరాలు 2లో

## నీట్ విద్యార్థులు ఆ సౌకర్యం వినియోగించుకోవడం

చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయింది - పొన్నం ప్రభాకర్



- నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం- వేలాది మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని మంత్రి వెల్లడి

(ప్రజా వీక్షణం)

నేడు జరిగిన రీ–నీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వేలాది మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా విద్యార్థులు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. నీట్ విద్యార్థులు ఉచిత ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయిందన్నారు.

## భారత్ ఇంధన భద్రతకు భారీ ఊరట..

- హర్మ్యూజ్ దాటిన 3 ఆయిల్ ట్యాంకర్లు
- 8.6 లక్షల మెట్రిక్ టన్నుల ముడిచమురుతో భారత్‌కు ప్రయాణం

(ప్రజా వీక్షణం)

భారత సముద్ర వాణిజ్యానికి, ఇంధన భద్రతకు పెద్ద ఊరట లభించింది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని మూడు భారతీయ జెండా కలిగిన భారీ క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లు విజయవంతంగా దాటాయి. 8.6 లక్షల మెట్రిక్ టన్నుల ముడిచమురుతో ఈ నౌకలు ప్రస్తుతం భారత ఓడరేవుల వైపు ప్రయాణిస్తున్నాయి.

వివరాలు 2లో



## ట్రంప్ అబద్ధాల కోరు, మిత్ర ద్రోహి.. ఇటలీ ప్రధాని మెలోనీ ఫైర్!

- ట్రంప్‌తో తీవ్రంగా విభేదించిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ
- ట్రంప్ అబద్ధాలు చెబుతారని, మిత్రులను వదిలేసి శత్రువులతో కలుస్తారని ఆరోపణ- ఇతర జీ7 దేశాల నేతలు ట్రంప్‌తో వ్యవహరించిన తీరుకు ఇది పూర్తి భిన్నం- విభేదాల నేపథ్యంలో అమెరికాతో కీలక వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకున్న ఇటలీ
- రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే మెలోనీ ఈ నిర్ణయం తీసుకున్నారని విశ్లేషణ

2



## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని...

ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

- నేడు దేశవ్యాప్తంగా నీట్ రీ ఎగ్జామ్
- నీట్ విద్యార్థుల కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయిన ప్రధాని మోదీ

(ప్రజా వీక్షణం)

ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటు కున్నారు. నీట్–యూజీ 2026 రీ–ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు.



## కాంగ్రెస్‌లో మళ్లీ రాజుకున్న 'థరూర్ వర్సెస్ ఖేరా' లొల్లి.. మోదీ భజనపై సొంత పార్టీలోనే ఘాటు విమర్శలు!

- నావికుల రక్షణపై మోదీ మాట్లాడారని ప్రశంసించిన శశి థరూర్
- విదేశాంగ శాఖ అధికారిక నివేదికలో ఎక్కడా నావికుల ప్రస్తావన లేదన్న పవన్ ఖేరా
- భారతీయ నావికులు మరణించిన అంశాన్ని మోదీ లేవనెత్తారన్న థరూర్

(ప్రజా వీక్షణం)

ఈ అంశానికి రాజకీయ రంగు పూయడం తగదంటూ సాక్ష్యా లతో థరూర్ సమాధానం రాహుల్ గాంధీ వైఖరిని శశి థరూరే తప్పుబట్టారన్న బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశి థరూర్ మరోమారు తన సొంత పార్టీలోనే తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారారు. జీ–7 సదస్సు వేదికగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ భారతీయ వాణిజ్య నౌకల నావికుల భద్రత గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను శశి థరూర్ ప్రశంసించడం ఇందుకు కారణమైంది.

వివరాలు 2లో



## ముంబైలో మళ్లీ కరోనా కేసులకలకలం!

- ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు- రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల ఎరుగుదల- తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు- యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

02



# రక్షణ రంగంలో భారత్ మరో ముందడుగు

మొదటిపేజీ తరువాయి

భారత నౌకాదళ శక్తిని, రక్షణ రంగంలో దేశ స్వావలంబనను చాటిచెబుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు నౌకలను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. స్టెల్త్ యుద్ధ నౌక 'దూనగిరి', భారీ సర్వే నౌక 'సంశోధక్', జలాంతర్గామి విధ్వంసక నౌక 'అగ్రే' లను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "రక్షణ రంగంలో భారత్ ఇకపై కేవలం కొనుగోలుదారుగా మిగిలిపోదు. మన సైనిక శక్తి ప్రపంచానికి మార్కెట్‌గా మారకూడదు. మన బలానికి నిర్వచనం ప్రపంచానికి మార్కెట్‌గా మారడంలో లేదు, మన స్వావలంబనలోనే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని, ఇదే నవ భారతానికి ఉన్న అతిపెద్ద బలమని ప్రధాని అన్నారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నేటి వరకు సాగిన ఈ ప్రయాణం కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోదీ తెలిపారు. మూడు నౌకల ప్రత్యేకతలుదూనగిరి: ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షిపణులు, మధ్యశ్రేణి గగనతల క్షిపణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు. సంశోధక్: ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవసరాల కోసం సముద్ర గర్భ డేటాను సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి. అగ్రే: ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ అబద్ధాల కోరు, మిత్ర ద్రోహి.. ఇటలీ ప్రధాని మెలోనీ ఫైర్!

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన మిత్రురాలి నుంచే ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. యూరప్‌లో ట్రంప్‌కు అత్యంత సన్నిహితురాలిగా, ఆయన విధానాలకు మద్దతుదారుగా పేరు పొందిన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, ఇప్పుడు ఆయనపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. ట్రంప్ ఒక అబద్ధాల కోరని, మిత్రులను కాదని శత్రువులకు వంత పాడతారని ఆమె తీవ్రంగా విమర్శించారు. అంతేగాక నవంబర్ మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న వేళ, పడిపోతున్న తన పాప్యులారిటీని చూసుకోవాలంటూ ట్రంప్‌కు చురకలు అంటించారు. జీ7 దేశాల నేతల్లో మరెవరూ చేయని సాహసాన్ని మెలోనీ చేయడం ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశం ఎంతో ఉత్సాహభరితంగా ముగిసిందని ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ సమావేశంలో ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పలువురు నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినా, చివరికి అంతా సర్దుకుపోయారు. కానీ, సమావేశం ముగిసిన వెంటనే మెలోనీ నేరుగా ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో, మయామిలో జరగాల్సిన యూఎస్-ఇటలీ బిజినెస్ ఫోరమ్‌ను ఇటలీ విదేశాంగ శాఖ రద్దు చేసింది. ఈ ఫోరమ్‌లోనే అమెరికా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'పాక్స్ సిలికా' అనే కీలక ఖనిజాల ఒప్పందంపై ఇటలీ అధికారికంగా సంతకం చేయాల్సి ఉంది. తాజా విభేదాలతో ఈ ఒప్పందం భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నిజానికి 2025లో ట్రంప్ తిరిగి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి యూరప్‌లోని చాలా మంది నేతలు ఆయనతో నేరుగా ఘర్షణకు దిగడం నష్టదాయకమని భావిస్తూ వచ్చారు. గతంలో ట్రంప్.. మెలోనీ అందాన్ని పొగిడినప్పుడు, దానిపై విమర్శలు వచ్చినా ఆమె మౌనంగానే ఉన్నారు. కానీ ఇప్పుడు ఆమె వైఖరి పూర్తిగా మారింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ వంటి నేతలు ట్రంప్‌తో విభేదించినా, సర్దుకుపోయే ధోరణినే ప్రదర్శించారు. కానీ, మెలోనీ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. వచ్చే ఏడాది ఇటలీలో జరగనున్న ఎన్నికలే మెలోనీ వ్యూహం మార్చుకోవడానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. 'యూరప్‌లో ట్రంప్‌కు కీలుబొమ్మ' అనే ముద్ర తన రాజకీయ భవిష్యత్తుకు నష్టం చేస్తుందని ఆమె గ్రహించినట్లున్నారు. ట్రంప్‌ను బహిరంగంగా సవాలు చేయడం ద్వారా ఓటర్ల వద్ద మంచి మార్కులు కొట్టేయవచ్చనే కొత్త సిద్ధాంతాన్ని మెలోనీ పరీక్షిస్తున్నారని రోమ్‌లోని లూయిస్ యూనివర్సిటీ పరిశోధకుడు లొరెంజో కాస్టెల్లని అభిప్రాయపడ్డారు. ట్రంప్ సన్నిహితుడు, గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్స్ రాయబారి పాలో జంపొల్లి కూడా 'ఇది ఇరు దేశాల మధ్య స్పష్టమైన విభజనను సూచిస్తోంది' అని వ్యాఖ్యానించడం ఈ విభేదాల తీవ్రతను స్పష్టం చేస్తోంది.

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు.. రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్‌లో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆసుపత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తన అర్ధాంగి బసవతారకం జ్ఞాపకార్థం, ఆమె చివరి కోరిక మేరకు ఈ ఆసుపత్రి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. క్యాన్సర్ చికిత్స సామాన్యులకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో 1988లో ఈ బృహత్కార్యానికి అంకురార్పణ చేశారు. ప్రవాస భారతీయులు, వైద్య నిపుణులు, దాతల సహకారంతో ఏర్పాటైన ఈ ఆస్పత్రిని 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100 పడకలతో ప్రారంభించారు. అప్పటి నుంచి నిరంతరాయంగా సేవలు విస్తరిస్తూ నేడు 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే సమగ్ర క్యాన్సర్ చికిత్సాలయంగా పేరు పొందింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి బాలకృష్ణ ఛైర్మన్‌గా, మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తూ తండ్రి ఆశయాన్ని పవిత్ర యజ్ఞంగా కొనసాగిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఆసుపత్రి ఏటా 3 లక్షల మందికి పైగా అవుట్‌పేషెంట్లకు, 90 వేల మంది ఇన్‌పేషెంట్లకు సేవలందిస్తోంది. ఇక్కడ చికిత్స పొందుతున్న వారిలో 65 శాతానికి పైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారే ఉండటం విశేషం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా కూడా వేలాది మందికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందుతోంది. ఇప్పటివరకు 8 వేలకు పైగా విజయవంతమైన క్యాన్సర్ సర్జరీలు, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు ఇక్కడ నిర్వహించారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అత్యాధునిక సదుపాయాలున్న మొబైల్ స్క్రీనింగ్ బస్సు ద్వారా మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ వంటి విభాగాల్లో సుమారు 250 మంది నిపుణులైన వైద్యులు సేవలందిస్తున్నారు. సోమవారం జరగనున్న రజతోత్సవ వేడుకలకు సీఎం చంద్రబాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు హాజరై ఆసుపత్రి 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని స్మరించుకోనున్నారు.

# భారత్ ఇంధన భద్రతకు భారీ ఊరట.. హార్మూజ్ దాటిన 3 ఆయిల్ ట్యాంకర్లు

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా కొన్నాళ్లుగా నిలిచిపోయిన ఈ జలమార్గంలో రవాణా తిరిగి ప్రారంభం కావడం భారత్‌కు శుభపరిణామం. ఈ విషయాన్ని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా ప్రకటించారు. 'దేశ్ వైభవ్', 'దేశ్ విభోర్', 'సన్మార్ హెరాల్డ్' అనే మూడు నౌకలు 94 మంది భారత సిబ్బందితో హార్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు ఆయన తెలిపారు. "ప్రధాని నరేంద్ర మోదీ గారి నిర్ణయాత్మక నాయకత్వంలో భారత ప్రభుత్వం దేశ సముద్ర ప్రయోజనాల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. మన నావికుల భద్రత, దేశ ఇంధన సరఫరా మార్గాల పరిరక్షణ కోసం మా మంత్రిత్వ శాఖ అన్ని సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తోంది" అని సోనోవాల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం ఈ మూడు నౌకలు జూన్ 24 నుంచి జులై 1 మధ్య భారత తీరానికి చేరుకోనున్నాయి. 'దేశ్ వైభవ్' జూన్ 24న గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు, 'దేశ్ విభోర్' అదే రోజున సిక్కా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. ఇక జూన్ 20న హార్మూజ్ జలసంధిని దాటిన 'సన్మార్ హెరాల్డ్' నౌక జులై 1న ఒడిశాలోని పారాదీప్ పోర్టుకు చేరుకోనుంది. ఈ పరిణామం వెనుక అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కీలక దౌత్యపరమైన పరిణామాలు ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఇటీవల ఒక ఒప్పందం కుదిరింది. జూన్ 18న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీని ప్రకారం ఇరాన్ తన వద్ద ఉన్న అత్యధిక శుద్ధి చేసిన యురేనియం నిల్వలను తగ్గించుకోవాలి, ప్రతిగా అమెరికా కొన్ని ఆంక్షలను సడలిస్తుంది. ఈ ఒప్పందం తర్వాత, అదే రోజున హార్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలపై ఉన్న ఆంక్షలను అమెరికా ఎత్తివేసింది. దీంతో నెలల తరబడి స్తంభించిన ఈ మార్గంలో చమురు ట్యాంకర్ల సంచారం తిరిగి ప్రారంభమైంది. దేశీయ ఇంధన అవసరాల కోసం అధికంగా ముడి చమురు దిగుమతులపైనే ఆధారపడి ఉన్న భారత్‌కు, సముద్ర మార్గాల్లో రవాణా నిరంతరాయంగా సాగడం అత్యంత ముఖ్యం. ఈ నౌకలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడం అనేది ఒకవైపు అంతర్జాతీయ దౌత్య విజయాన్ని, మరోవైపు భారత ప్రభుత్వం తన ఇంధన భద్రతకు, సముద్ర ప్రయోజనాలకు ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. సున్నితమైన అంతర్జాతీయ జలాల్లో ప్రయాణించే నౌకలు, సిబ్బంది భద్రత కోసం వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం నిరంతరం కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్‌లో మళ్లీ రాజుకున్న 'థరూర్ వర్సెస్ ఖేరా' లొల్లి.. మోదీ భజనపై సొంత పార్టీలోనే ఘాటు విమర్శలు!

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన బహిరంగ, వ్యక్తిగత సమావేశాల్లో పౌర నావికులను సైనిక దాడుల లక్ష్యాలుగా చేసుకోకూడదనే స్పష్టమైన సందేశాన్ని మోదీ బలంగా వినిపించారని థరూర్ కొనియాడారు. అయితే ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రచార విభాగం అధినేత పవన్ ఖేరా స్పందిస్తూ.. శశి థరూర్‌పై సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. పవన్ ఖేరా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విదేశాంగ శాఖ విడుదల చేసిన భారత్-అమెరికా అధికారిక ఉమ్మడి ప్రకటనలో ఒమన్ గల్ఫ్‌లో అమెరికా దళాల దాడి వల్ల ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఉదంతం గురించి ఎక్కడా ప్రస్తావన లేదని స్పష్టం చేశారు. "ప్రధాని మోదీపై శశి థరూర్‌కున్న ఆరాధన భౌతిక ప్రపంచ సరిహద్దులను దాటిపోయింది. అందుకే మోదీ అనని మాటలను కూడా ఆయన వినగలుగుతున్నారు" అంటూ పవన్ ఖేరా ఎద్దేవా చేశారు. దీనికి తోడుగా, విపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయాలకు భిన్నంగా థరూర్ ప్రభుత్వం వైపు మాట్లాడటంపై కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ పరిణామాన్ని సొమ్ము చేసుకునేందుకు రంగంలోకి దిగిన బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా.. కాంగ్రెస్ అంతర్గత విభేదాలను ఎండగడుతూ రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే శశి థరూర్ ఆయనకు గట్టి షాక్ ఇచ్చారని వ్యాఖ్యానించారు. సొంత పార్టీ నుంచే విమర్శలు వెల్లువెత్తడంతో శశి థరూర్ ఎక్స్ వేదికగా దీటుగా బదులిచ్చారు. దేశ పౌరుల ప్రాణాల రక్షణ, నావికుల భద్రత వంటి జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసం వివాదంగా మార్చడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు. ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన ఈ అంశంలో రాజకీయం చేయడం కంటే పౌరుల క్షేమం కోసం అందరూ ఏకమవ్వాలని హితవు పలికారు. అంతేకాకుండా, తాను ప్రింట్ మీడియాలో వచ్చిన కథనాలు, గూగుల్ జెమిని సారాంశాల ఆధారంగానే నిజాలు మాట్లాడానని, తన జీవితంలో ఎప్పుడూ వాస్తవాలను వక్రీకరించలేదని థరూర్ గట్టిగా సమర్థించుకున్నారు.

# టీఎంసీకి భారీ షాక్.. 440 కోట్ల నిధులున్న బ్యాంకు ఖాతాలు స్తంభన

మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.440 కోట్ల నిధులున్న ఈ ఖాతాలపై వేటు పడటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. తిరుగుబాటు నేత రిత్నబ్రత బెనర్జీ వర్గానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బిధానగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు ప్రారంభమయ్యాయి. పార్టీ ఖాతాల్లో జమ అయిన నిధుల మూలాలపై సమగ్ర విచారణ జరపాలని, అందులో "కట్ మనీ", బలవంతపు వసూళ్లు, ప్రజాధనం దుర్వినియోగం వంటి అక్రమాలు ఉన్నాయని వారు ఆరోపించారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు.. కోల్‌కతాలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సెంట్రల్ ప్లాజా బ్రాంచ్‌లో ఉన్న పార్టీ ఖాతాల నుంచి నగదు ఉపసంహరణ (డెబిట్ ఆపరేషన్స్) నిలిపివేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఇటీవలి ఎన్నికల అనంతరం టీఎంసీలో విభేదాలు పొడచూపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే పార్టీ మాజీ కోశాధికారి అరూప్ బిస్వాస్ జూన్ 12న బ్యాంకు యాజమాన్యానికి లేఖ రాస్తూ.. పార్టీలో అంతర్గత వివాదాలు ఉన్నందున లావాదేవీలను నిలిపివేయాలని అభ్యర్థించారు. అయితే, తిరుగుబాటు ఎమ్మెల్యేల ఫిర్యాదుతో ఈ వ్యవహారంలోకి పోలీసులు ప్రవేశించి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలను టీఎంసీ అధికారిక వర్గాలు తీవ్రంగా ఖండిస్తూ, ఇదంతా రాజకీయ ప్రేరేపితమని ఆరోపిస్తున్నాయి. తమ పార్టీ ఆర్థిక లావాదేవీలన్నీ పారదర్శకంగానే ఉన్నాయని, ఈ వ్యవహారాన్ని చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాయి. మరోవైపు, అరూప్ బిస్వాస్‌కు పార్టీ ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే, పార్టీ నిధులపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాల్సిందేనని తిరుగుబాటు వర్గం పట్టుబడుతోంది. ఈ తాజా ఘటనతో పార్టీ ఆస్తులు, ఉనికి కోసం సాగుతున్న ఆధిపత్య పోరు మరింత ముదిరినట్లయింది.

# ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!

మొదటిపేజీ తరువాయి

రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ (హెచ్1ఎన్1), ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్‌లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్‌లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు. రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటమే ఈ వైరస్‌ల వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. గాలిలో వైరస్‌లు ఎక్కువసేపు నిలిచిపోవడానికి ఈ పరిస్థితులు దోహదపడుతున్నాయని బీఎంసీ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దక్షా షా తెలిపారు. వర్షాలు విస్తారంగా కురిస్తే వాతావరణం శుభ్రపడి, వైరస్‌ల వ్యాప్తి తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు.. డ్రైవర్ అప్రమత్తతో 41 మంది సేఫ్

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఇవాళ ఉదయం 41 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సు అలుగునూరు దాటి కాకతీయ కాలువ సమీపానికి చేరుకోగానే ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన డ్రైవర్ ప్రశాంత్, బస్సును రోడ్డు పక్కన ఆపివేశారు. క్షణాల్లోనే ఆయన బస్సు డోర్‌తో పాటు ఎమర్జెన్సీ ద్వారాన్ని కూడా తెరిచి ప్రయాణికులందరినీ కిందకు దింపేశారు. ప్రయాణికులు కిందకు దిగిన నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

## చేగొండపల్లిలో తొమ్మిది అడుగుల కొండచిలువ కలకలం !

- భయాందోళనలో గ్రామస్థులు.. కొట్టి చంపిన స్థానికులు

**పోలవరం, జూన్ 21 (ప్రజా వీక్షణం):**



ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో గత రాత్రి ఓ భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. స్థానిక వినాయకుడి గుడి సమీపంలో సుమారు 9 అడుగుల పొడవున్న కొండచిలువ హఠాత్తుగా ప్రత్యక్షం కావడంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అది గ్రామంలోని వీధుల్లో సంచరిస్తూ కనిపించడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. కొండచిలువ వచ్చిన విషయం ఊరంతా పొక్కడంతో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కొందరు సాహసించి దానిని పట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ వన్యప్రాణి అదుపులోకి రాలేదు. పైగా అది ఎదురుదాడికి ప్రయత్నించడంతో భయాందోళన చెందిన కొందరు గ్రామస్థులు ఆగ్రహంతో దానిపై కర్రలతో దాడి చేసి హతమార్చారు. ఈ ఘటనపై స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. జనావాసాల్లోకి ఇలాంటి భారీ వన్యప్రాణులు రావడంపై గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అధికారులు కొండచిలువను చంపడంపై పలువురు పర్యావరణ ప్రేమికులు విచారం వ్యక్తం చేశారు. నోరు లేని వన్యప్రాణులను చంపకుండా, అధికారులకు సమాచారం అందించి సంరక్షించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. కాగా, వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పొలాలు, పొదల నుంచి పాములు, కొండచిలువలు జనావాసాల్లోకి వచ్చే ప్రమాదం ఉందని, గ్రామస్థులు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## పెదవేగి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఘనంగా 'యోగాంధ్ర-2026'

- పాల్గొన్న ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్
- యోగాతోనే శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత: ఎస్పీ వెల్లడి

**పెదవేగి, జూన్ 21:(ప్రజా వీక్షణం)**




12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెదవేగి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో 'యోగాంధ్ర-2026' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బంది, మరియు ప్రస్తుతం శిక్షణ పొందుతున్న (స్టైపెండ్రీ క్యాడెట్ ట్రైనీ) సిబ్బందితో కలిసి స్వయంగా యోగాసనాలు వేశారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ యోగా సాధనలో సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ.. నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీస్ సిబ్బందికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా కేవలం శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, అద్భుతమైన మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు క్రమశిక్షణ పెంపొందుతాయని ఆయన సందేశాన్ని ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఉన్నతాధికారులు, సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో ట్రైనీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## ముప్పాల గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహణ

**చందర్లపాడు జూన్ 21 (ప్రజా వీక్షణం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పీవీఎన్ మాధవ్ సూచనలతో అడ్డూరి శ్రీరామ్ ఆదేశాల మేరకు చందర్లపాడు మండల అధ్యక్షులు గుత్తా బాలకృష్ణ ఆధ్వర్యంలో ముప్పాల గ్రామంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుత్తా బాలకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది మన శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు క్రమశిక్షణ ఏకాగ్రతను పెంపొందించే ఉత్తమ సాధనమని తెలిపారు ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోసాని గురునాథం మండల ఉపాధ్యక్షులు రెళ్ళ లక్ష్మణరావు యువ మోర్చా మండల అధ్యక్షులు పాటి బాలాజీ కూటమి నాయకులు బీజేపీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## శీలం వెంకటేశ్వరరావు, వెలిది నాగబాబు, నాయుడు రామకృష్ణరావు గౌడ్, కాల్నిడి వాసుల పిలుపు

- నేడు కొయ్యలగూడెంలో కూటమి నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ!
- కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ఏర్పాట్లు
- ముఖ్య అతిథులుగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
- కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని నేతల విజ్ఞప్తి

**టి. నరసాపురం, జూన్ 22:(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. ఈ రోజు అనగా (సోమవారం) పోలవరం నియోజకవర్గ స్థాయి భారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రముఖులు ప్రకటించారు. టి. నరసాపురం మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వెలిది నాగబాబు, మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణరావు గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు కాల్నిడి వాసు (శ్రీనివాస్) మరియు ఉపాధ్యక్షులు దవులురి సూర్య నారాయణ సంయుక్తంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలవరం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన కొయ్యలగూడెం మండలం, కన్నాపురం రోడ్‌లో గల 'సురేష్ కన్వెన్షన్' హాల్‌లో ది. 22-06-2026 (సోమవారం) సాయంత్రం 3:00 గంటలకు ఈ నియోజకవర్గ స్థాయి భారీ సమావేశం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశానికి ముఖ్య అతిథులుగా: పుట్టా మహేష్ కుమార్ (ఏలూరు పార్లమెంట్ సభ్యులు) అలాగే కొలుసు పార్థసారథి (గౌరవ మంత్రి వర్యులు), బడేటి రాధాకృష్ణయ్య (జిల్లా టీడీపీ అధ్యక్షులు), కోళ్ల నాగేశ్వరావు గారు (నియోజకవర్గం పరిశీలకులు), చిర్రి బాలరాజు (స్థానిక శాసనసభ్యులు - ఎమ్మెల్యే ) పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని నేతలు తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, బూత్ కో-కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, యూనిట్ కో-ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, క్లస్టర్ కో-ఇన్చార్జులతో పాటు వివిధ పదవులలో ఉన్న ముఖ్య నాయకులు తరలిరావాలని కోరారు. అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకల్లా కొయ్యలగూడెం సురేష్ కన్వెన్షన్‌కు భారీ సంఖ్యలో చేరుకుని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గమనిక: 22.06.2026 సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు సభ ప్రారంభమగును. అందరూ సమయపాలన పాటించగలరు.







## అఖండ గోదావరి తీరాన వైభవంగా శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు

- పాత పోలవరంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు
- జూన్ 25న ఉదయం 10:44 గంటలకు మహా ప్రతిష్ఠాపన
- భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు

**పోలవరం, జూన్ 21 (ప్రజా వీక్షణం):**

అతి పవిత్రమైన పాత పోలవరంలోని అఖండ గోదావరి నదీ తీరాన వెలసిన శ్రీ జ్ఞానదుర్గా, గణపతి, శ్రీ కోదండ రామాలయం, అభయాంజనేయ స్వామి, ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలు జూన్ 23 నుండి 25 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. వేద పండితులు, స్మార్త బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన శుభముహూర్తాలలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ వేడుకల వివరాలను ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. మూడు రోజుల ఉత్సవాల షెడ్యూల్ క్రింది విధంగా ఉంది: మూడు రోజుల ప్రతిష్ఠా కార్యక్రమాల వివరాలు: తేదీ నిర్వహించే విశేష పూజలు / కార్యక్రమాలు జూన్ 23 (మొదటి రోజు) గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, గ్రామోత్సవాలు, గోపూజ, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠాపన హోమాలు. జూన్ 24 (రెండవ రోజు) విగ్రహాలకు జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం, వస్త్రాధివాసం మరియు పంచశయ్యాధివాసం వంటి విశేష అధివాస కార్యక్రమాలు.

జూన్ 25 (మూడవ రోజు)

నవదాన్యన్యాసం, నవరత్న న్యాసం, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠాపన. ఉదయం 10:44 గంటలకు సింహలగ్నంలో శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం. అనంతరం పూర్ణాహుతి, సర్వదర్శనం, మహా అన్నసమారాధన.

ఆలయ కమిటీ విజ్ఞప్తి: "ఈ మహా క్రతువుకు భక్తులందరూ సకుటుంబ సమేతంగా విచ్చేసి, స్వామి మరియు అమ్మవార్ల దివ్య మంగళ స్వరూపాలను దర్శించుకోవాలి. తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆ సర్వేశ్వరుని కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నాం." ఈ ప్రతిష్ఠా మహోత్సవాలకు గోదావరి పరివాహక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



## ప్రాణం పోసిన మానవత్వం

- జట్ల సత్యనారాయణ చొరవతో బాధితుడికి రూ. 10 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు
- కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రామకృష్ణ దీనస్థితిపై స్పందన
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్లి సాయం ఇప్పించిన ఏఎంసీ డైరెక్టర్

**పోలవరం:జూన్ 21(ప్రజా వీక్షణం)**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక స్తోమత లేక ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక పేద వాడికి జనసేన నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ చొరవ కొండంత అండగా నిలిచింది. ఆయన తక్షణమే స్పందించి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు) భారీ సాయం మంజూరైంది. మధ్యాహ్నపు వారిగూడెం గ్రామానికి చెందిన కన్నుబోయిన రామకృష్ణ గత కొంతకాలంగా తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. వైద్యానికి భారీగా ఖర్చవుతుండటం, అందుకు తగ్గ ఆర్థిక స్తోమత లేకపోవడంతో సకాలంలో చికిత్స తీసుకోలేక ఆయన కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న ఈ దీనస్థితిని స్థానిక జనసేన నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ తెలుసుకున్నారు. మానవత్వంతో వెంటనే స్పందించిన ఆయన, రామకృష్ణ పరిస్థితిని వివరిస్తూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దృష్టికి ఈ విషయాన్ని అత్యంత వేగంగా తీసుకెళ్లారు. జట్ల సత్యనారాయణ ఇచ్చిన సమాచారంతో నిమిషం కూడా ఆలస్యం చేయకుండా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రంగంలోకి దిగారు. తక్షణమే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి, రామకృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. "పదవి అంటే పేదవాడి కష్టంలో తోడుగా నిలవడం. జనసేన అంటే జనం కోసం పని చేయడం అంటూ అలాగే రామకృష్ణకి మెరుగైన వైద్యం అందించి, ఆయన కుటుంబానికి అండగా నిలవడం మా బాధ్యత." అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. సకాలంలో చొరవ చూపి తమకు అండగా నిలిచిన జనసేన నాయకుడు జట్ల సత్యనారాయణకి, స్పందించి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి బాధితుడు రామకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు మధ్యాహ్నపువారిగూడెం గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# ఆరోగ్యవంతమైన జీవనం యోగాతోనే సాధ్యం

## - ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి





**తాడేపల్లిగూడెం ప్రతినిధి జూన్ 21 (ప్రజా వీక్షణం)**

ఆరోగ్యవంతమైన జీవనం యోగాతోనే సాధ్యమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారత దేశానికే దక్కుతుందని తెలిపారు. యోగాతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటుతోందని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఈ యోగా ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాకు నిత్యం కొంత సమయాన్ని కేటాయించి తమ జీవితంలో భాగం చేసుకోవాలని వివరించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని తెలిపారు. యోగాసనాల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. కోల్ కతాలో నిర్వహించిన అంతర్జాతీయ× యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమానికి సీపీఈఎస్ కు చెందిన డాక్టర్ సంధ్యారాణి సమన్వయ కర్తగా వ్యవహరించారు. సాస్ సహాయకులు సంధ్యారాణి, సాయి రామ్ ఆచార్యులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందితో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ శీనివాసన్, డాక్టర్ జి.సంతోష్ కుమార్, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ జగన్మోహన్ రావు, డాక్టర్ తపస్ తదితరులు పాల్గొన్నారు.

# డోలరోహరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**దేవరకద్ర జోన్ 21 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన యూత్ నాయకులు చల్మారెడ్డి కూతురి డోలారహణా కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఉమ్మారెడ్డి సరోజినీ నగర్ లో పిల్లలకు విద్యా సామాగ్రి పంపిణీ

**బాపట్ల : జూన్ 21 (ప్రజా వీక్షణం)**

బాపట్ల పట్టణంలోని ఉమ్మారెడ్డి సరోజినీ నగర్ కాలనీ నందు ఉన్న రామాలయంలో సామజిక సేవకురాలు బంద్రెడ్డి రజని పిల్లలకు రామ నామ స్మరణ చేపించి పాఠశాలలు పునఃప్రారంభం అయిన సందర్భంగా నోటు పుస్తకాలు,పెన్నులు,స్కెల్స్ మరియు స్నాక్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ...బాగా చదువుకోవాలని,చిన్నప్పటి నుండే సేవా కార్యక్రమం అలవర్చుకోవాలని అన్నారు.పెద్దలను గౌరవించాలని సూచించారు.అలాగే వయసులో పెద్ద వారైనా మాతృమూర్తికి గొడుగును అందజేశారు.



# పెదకాకాని నూతన ఎస్ఐను సన్మానించిన తిరువీధుల శంకర్ ప్రసాద్

**బాపట్ల : జూన్ 21 (ప్రజా వీక్షణం)**

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం పోలీస్ స్టేషన్ లో పల్నాడు జిల్లా నకరికల్లు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పెదకాకాని నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన చల్ల సురేష్ ను ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ శాలువా,పుష్ప గుచ్ఛంతో సన్మానించి,అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో కొర్రపాటి సురేష్,రమేష్,వెంకట రావు,సుబ్బారావు తదితరులు పాల్గొని నూతన ఎస్ఐ చల్ల సురేష్ ను ఘనంగా సన్మానించారు.



# కిట్స్ వరంగల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కిట్స్ వరంగల్ ఫిజికల్ ఎడ్యుకేష న్ విభాగం ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, శ్వాస వ్యాయామాలపై శిక్షణ అందించారు. మాజీ రాజ్య సభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీ కాంతరావు, కిట్స్ కోశాధికారి పి. నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్‌కుమార్ పాల్గొని యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, 90 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆరోగ్యవంతమైన జీవనం కోసం నిత్యం యోగాసాధన చేయాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**



ప్రతి మనిషి ఆరోగ్యవంత మైన జీవనం కోనసాగించా లంటే నిత్యం యోగా సాధన చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వరంగల్ కమిషనరేట్‌లోని పరేడ్ మైదానంగా ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గోన్న ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గోని యోగా, ధ్యాన సాధన చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ నిత్యం విధి నిర్వహణ లో భాగంగా ఎన్నో ఒత్తిళ్ళకు గురైయ్యే పోలీసులకు యోగా సాధన ఓ దివ్య ఔషదమని, ప్రతి రోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించాడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభ్యమవుతుందని. ప్రపంచానికి యోగాను పరిచయం చేసినందుకు భారతీయులుగా మనందరం గర్వపడాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్ యోగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ప్రతినిధి శోభ, ధ్యాన శిక్షకురాలు మాధవి తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐ,ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.




# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమం

## - ఏకశిలా పార్కులోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన ప్రజా ప్రతి నిధులు, కలెక్టర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**



హనుమకొండ లోని ఏకశిలా పార్కులోని ఆచార్య జయ శంకర్ విగ్రహానికి శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తెలంగాణ తెలుగు అకాడమీ ఛైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయ ణ, తదితరులు పూలమాల లు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ తెలం గాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సాధనకు జరిగిన ఉద్యమం లో ఆచార్య జయశంకర్ సార్ సేవలను ఈ సందర్భం గా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ఆచార్య జయశంకర్ కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లు, వివిధ సంఘాల ప్రతినిధు లు, ప్రజలు పాల్గొన్నారు.



# 997 మార్కులతో మెరిట్ లో మెరిసిన సాయి శ్రేష్టిత

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఖానా శాంతి వనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ మెరిట్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్టిత విశేష ప్రతిభ కన బరిచింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 997 మార్కులు సాధిం చిన ఆమెకు గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మెరిట్ విద్యార్థులను అభినందించా రు. విద్యార్థులు తమ భవి ష్యత్ విద్యా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షిస్తూ, వారి కృషి, పట్టుదల, అంకిత భావానికి గుర్తింపుగా ఈ పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ చైర్మన్ తీగల భరత్ గౌడ్, ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి, డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్, కోటిచింతల మమత కుమారి, లాడే శివ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించా రు. విద్యార్థుల కృషికి లభించిన ఈ గౌరవం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత విజయా లు సాధించి కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# హనుమకొండలో చైన్ స్నాచింగ్

## - మూడు తులాల బంగారు గొలుసు అపహరణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**



హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటన చోటు చేసుకుంది. ఈ విషయాన్ని సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, బాధితురాలు పెద్దిరెడ్డి పుష్పలత (69) ఆదివారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో ఎస్బి హెచ్ కాలనీలోని తన నివా సం సమీపంలో ఉండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తు లు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో ఉన్నసుమారు మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని పరా రయ్యారు. ఫిర్యాదు అందు కున్న వెంటనే సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ బాధితురాలి ఇంటి వద్దకు చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నా రు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగం లోకి దింపినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. త్వరలోనే నింది తులను గుర్తించి అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రజలు బంగారు ఆభరణాలు ధరించే సమయంలో అప్ర మత్తంగా ఉండాలని, అను మానాస్పద వ్యక్తులు కని పించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ సూచించారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆర్బిట్ ఇ-టెక్నో విద్యార్థుల ప్రతిభ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని వరంగల్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన యోగా ఉత్సవ కార్యక్రమంలో ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగాసనాలు, ప్రాణా యామం, మానసిక సంతుల నానికి సంబంధించిన సాధన లు ప్రేక్షకులను ఆకట్టుకున్నా యి. యోగా ద్వారా నిత్య జీవితంలో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తమ ప్రద ర్శనల ద్వారా చాటిచెప్పారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ (ఐపీఎస్) విద్యార్థుల తో ప్రత్యేకంగా ఫొటో సెషన్ లో పాల్గొని వారి ప్రతిభ, క్రమశిక్షణను అభినందించా రు. ఈ వేడుకలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట డివిజన్ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఎం. మహేంద ర్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థు లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# నగర పారిశుద్ధ్యంపై రాజీ లేదు చాహాత్ బాజ్‌పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

నగర పారిశుద్ధ్యంపై ఎలాంటి రాజీ ఉండదని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని జీడబ్ల్యూఎంసీ ఇన్చార్జ్ కమిషనర్, హన్మ కొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి హెచ్చరించారు. ఆదివారం కాశిబుగ్గ కూడలి వద్ద నిర్వ హించిన 2కే రన్ కార్యక్రమా నికి హాజరై, ట్రాఫిక్‌కు అంత రాయం కలిగిస్తూ అపరి శుభ్రంగా నిర్వహిస్తున్న టీ దుకాణాన్ని గుర్తించారు. రోడ్డుపై వ్యర్థాలు వేయడం, పారిశుద్ధ్య నిబంధనలు పాటించకపోవడంతో సంబం ధిత దుకాణదారునికి రూ. 1,000 జరిమానా విధించా లని అధికారులను ఆదేశిం చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్య త అని పేర్కొంటూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యాపారాలు నిర్వ హించవద్దని సూచించారు. పారిశుద్ధ్య నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



# ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా

## - జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్






**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి అన్నారు. ఆయు ష్ విభాగం ఆధ్వర్యంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం2026 సందర్భంగా ఆదివారం హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగ నిపు ణుల సమక్షంలో ఆసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలు వైన ప్రాచీన వారసత్వ మని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో భాగమైంద ని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు లభిస్తు న్న ఆదరణ ప్రతి భారతీయు డికి గర్వకారణమన్నారు.ప్రస్తుత జీవన శైలి మార్పుల కారణంగా వెన్నునొప్పి, మెడ నొప్పి, మోకాళ్ల నొప్పులు, రక్తపోటు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నా యని పేర్కొన్నారు. ఇటు వంటి సమస్యలను నివారిం చడంలో యోగా, ప్రాణాయా మం, ధ్యానం కీలక పాత్ర పోషి స్తాయని అన్నారు. యోగా సాధనకు ప్రత్యేక పరికరాలు, ఖరీదైన జిమ్‌లు లేదా పెద్ద ప్రదేశాలు అవసరం లేదని, ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి యోగా చేయవచ్చని అన్నా రు ముఖ్యంగా మహిళలు, కుటుంబ సభ్యులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.విద్యార్థులకు యోగా, ప్రాణాయామం, ధ్యానం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, అనులోమ- విలోమ, భ్రమరి వంటి ప్రాణా యామాలు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు చదువులో మెరుగైన ఫలి తాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా యోగా గురువు లు ప్రదర్శించిన వివిధ ఆసనాలు ఆకట్టుకున్నాయి. వయ స్సుతో సంబంధం లేకుండా క్రమ శిక్షణతో యోగా సాధన చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడు తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించి న ఆయుష్ శాఖ, క్రీడా శాఖ, యోగా శిక్షకులు, అధికారు లు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. యోగాను దినచర్యలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ దుర్గా రామ్ కుమార్, డివైఎస్ ఓ ప్రశాంత్,డీపీఆర్ ఓ ఆయూబ్ అలీ, బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ మహేందర్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భాను, డిప్యూటీ నోడల్ అధికారి డాక్టర్ జి రాము, డాక్టర్ శోభారాణి, డాక్టర్ సతీష్, డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ మమతా మాధవి, ఇన్స్పెక్టర్లు ప్రభు చైతన్య, రాజేందర్, వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేపలు, రొయ్యల్లో తలెత్తే వ్యాధులను అత్యాధునిక పరీక్షా పద్ధతుల ద్వారా ముందుగానే గుర్తించవచ్చు

## - ఉండి ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్ పరిశోధనా శాస్త్రవేత్తలు డాక్టర్ శాస్త్రి, డాక్టర్ ధీరన్





**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 21 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం లోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చేపలు, రొయ్యల వ్యాధి నిర్ధారణ, ఆరోగ్య నిర్వహణ పద్ధతులు అనే అంశంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్య క్రమం ఆదివారం మూడో రోజుకు చేరుకుంది. నేషనల్ ఫిషరీస్ డెవల ప్మెంట్ బోర్డు ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ఫిషరీ సైన్స్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.దేవివరప్రసాద్ రెడ్డి నేతృత్వం వహిస్తున్నారు. ఈ సంద ర్భంగా ఉండి ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్ పరిశోధనా శాస్త్రవేత్తలు డాక్టర్ శాస్త్రి, డాక్టర్ ధీరన్ మాట్లాడుతూ చేపలు, రొయ్యల్లో కనిపించే ప్రాథమిక లక్షణాలను, వ్యాధి వ్యాప్తిని అంచనా వేయడానికి అవలంబించాల్సిన పద్ధతులు, పరీక్షల కోసం సరైన నమూనాలను ఎలా సేకరించాలో తెలియజేశారు. కణజాల పరీక్షల (హిస్టోపాథాలజీ) ద్వారా వ్యాధి తీవ్రతను అర్థం చేసుకునే విధానం, రోగ నిరోధక సంబంధ పరీక్షల (ఇమ్యునోడయాగ్నోసిస్) ద్వారా వ్యాధి కారకాలను గుర్తించే ఆధునిక పద్ధతులను తెలియజేశారు. సరైన ఆహారం అందకపోవడం వల్ల చేపలు, రొయ్యల్లో ఏయే లోప వ్యాధులు తలెత్తుతాయి, వాటి లక్షణాలు, నివారణా చర్యలు, సమతుల్య ఆహార నిర్వహణ పద్ధతుల గురించి వివరంగా వివరించారు. వీటిని సకాలంలో గుర్తించి, పోషకాలను అందించడం ద్వారా పెద్ద నష్టాలను నివారించ వచ్చన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యాధునిక వ్యాధి నిర్ధారణ పద్ధతులు, వైరస్ లను గుర్తించేందుకు ఉపయోగించే ఆధునిక సాంకేతికత గురుంచి సమగ్రంగా వివరించారు. ఈ అత్యాధునిక పరీక్షా పద్ధతుల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా జలచరాల పెంపకంలో అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.

# 30న విజయవాడలో రైతుల సమస్యలపై మహాధర్నా

## - సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య .

**జీలుగుమిల్లి జూన్ 21 (ప్రజా వీక్షణం)**

పొగాకు రైతులు, పామాయిల్ రైతులు, మొక్కజొన్న మరియు వేరుశనగ తదితర పంటల పండించే రైతుల సమస్యలపై జూన్ 30వ తేదీన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఆదివారం జీలుగు మిల్లి మండలం అంకంపాలెంలో సిపిఐ మండల సమితి సమావేశం కొప్పుల నాగరాజు అధ్యక్షతన జరిగింది. సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య మండలంలో సిపిఐ కార్యకలాపాలను వివరించారు. సమా వేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందా యని విమర్శించారు.గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచడం వల్ల అన్ని రకాల నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ధరలు నియంత్రణకు సిపిఐ నిర్వ హించే పోరాటాలలో, ఆందోళనలలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టాలని కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానిక సమస్య లపై ఆగస్టు 6 నుండి 16 వరకు ప్రచార ఆందోళన కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు




మాట్లాడుతూ వి ఎస్ ఎస్ ల అభివృద్ధికి, సక్రమంగా పనిచేయుటకు విఎస్ఎస్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమితి సమావేశంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు జేవి రమణరాజు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఓర్సు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

ప్రజావీక్షణం
దినపత్రిక

# రైతుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం..

## రైతుబంధు పేరుతో దగ చేస్తున్న రేవంత్ రెడ్డి..

**దేవరకద్ర జూన్ 21 ప్రజా విక్షణం**

రైతుల సమస్యలు పరిష్కారం చేయడంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వము పూర్తిగా విఫలం అయిందని మండల బి ఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో రైతులకు అడుగడుగున మోసాలు జరుగుతున్నాయి తప్ప వారికి ఎటువంటి ఉపయోగం లేదని వారు అన్నారు. యాసంగిలో రైతుబంధు వ్యవసాయం చెప్పి మోసం చేయడం జరిగిందని మళ్లీ ఇప్పుడు వానకాలంలో రైతు బంధు వేస్తాము చెప్పి రైతులను మోసం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఇష్టం వచ్చినట్లు కరెంటు పోతుంది అని వారు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా విఫలం అయిందని వారు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని వారు విఫలమైందని వారు ఆరోపణలు చేశారు. రైతులకు సరిపడు యూరియా కూడా సక్రమంగా పంపిణీ చేయడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రజా



ప్రతినిధులు కళ్ళు తెరుచుకొని రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని వారి కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ మూడ కమిటీ సభ్యులు కర్ణం రాజు, వెంకట రాములు, బాలరాజు, ఆంజనేయులు, నరేష్, కొండారెడ్డి, అడ్డు, మధు, రాధాకృష్ణ, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ గుర్రై రెండు బర్రెలు మృతి

**దేవరకద్ర జూన్ 21 ప్రజా విక్షణం**

కరెంట్ షాక్ కు గుర్రై రెండు బర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బలు సుపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన శ్రీనివాసులకు సంబంధించి గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి బలుసుపల్లి శివారులో విద్యుత్ వైర్లుతగిలి రెండు బర్రెలు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. సుమారు రెండు లక్షల పైనే ఉన్నదని ఆయన తెలిపారు. రైతు కూడా సరైన సమాచారం ఇవ్వలేదని ప్రజలు తెలిపారు.



# నందిగామ శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**నందిగామ జూన్ 21 (ప్రజావీక్షణం న్యూస్ )**

యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత ఏకాగ్రత గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు నందిగామ శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ నందిగామ శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగా ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఏకాగ్రత గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు నందిగామ శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ యోగాసనాలను ఆసక్తిగా అభ్యసించారు గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించి యోగాసనాలు చేయించారు యోగా ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని ఆయన తెలిపారు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు యోగా పట్ల ఆసక్తిని కల్పించారు. యోగా సనాలను ఆసక్తిగా అభ్యసించారు. గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు



ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించి యోగాసనాలు చేయించారు యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని ఆయన తెలిపారు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు యోగా పట్ల ఆసక్తిని కల్పించారు.

# జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్షల నిర్వహణ

## - కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

హనుమకొండ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా, 4,196 మంది అభ్యర్థులకుగాను 3764 మంది హాజరయ్యా రు. 432 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్ల డించారు. కాగా హన్మకొండ లోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పరీక్ష కేంద్రానికి ఎంతమంది అభ్య ర్థులకు గాను ఎంతమంది హాజరయ్యారని అధికారుల ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ పరి శీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టి, అభ్య ర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకు న్నామని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎలాంటి లోటు పాట్లు లేకుండా సాఫీగా పూర్తి కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, పోలీస్ సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకం గా అభినందించారు.






# జర్నలిస్టులు విశ్వసనీయత కాపాడుకోవాలి

## - ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ సోమసుందర్

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 21 (ప్రజా వీక్షణం)**

నిష్పక్షికంగా వార్తలు రాయటం ద్వారా జర్నలిస్టులు తమ విశ్వసనీయతను కాపాడుకోవాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ దూసనపూడి సోమసుందర్ సూచించారు. స్థానిక గొల్లగూడెం సెంటర్లో సోమసుందర్ నివాసంలో ఏ.పి.యు. డబ్ల్యూ.జె.,తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సోమసుందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పలువురు పాత్రికేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమసుందర్ మాట్లాడుతూ సమాజంలో వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుంటారని వాటిని నిష్పాక్షికంగా వార్తలుగా రాసి ప్రజలకు అందించడం పాత్రికేయుల బాధ్యత అని, అలాంటి జర్నలిస్టులకే సమాజంలో విశ్వసనీయత ఉంటుందన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యం, బీమా, పింఛన్లు, ఇళ్ళు, పిల్లల చదువులు తదితర న్యాయమైన కోరికల సాధనకు యూనియన్ కృషి చేస్తుందన్నారు. పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ జర్నలిజంలో నైతిక విలువల పరిరక్షణకు, పాత్రికేయ కుటుంబాల సంక్షేమానికి సోమసుందర్ దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. సోమసుందర్ మార్గదర్శకత్వంలో పాత్రికేయులంతా విధి నిర్వహణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యూ. డబ్ల్యూ.



జె.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యడ్లపల్లి మురళి, జిల్లా కార్యదర్శి గజపతి ప్రసాద్, జర్నలిస్టులు ఖాదర్ మొహిద్దీన్, తేతలి గంగాధర రెడ్డి, చిట్యాల రాంబాబు, అలమండ నరసింహారావు, కోలాటి మోషే బాబు, చిక్కాల రామకృష్ణ, మైలవరపు రవి, శీలి రాజు, పుండరీ కాక్షుడు, శీలి మహేష్, మారంపూడి యేసు, బాసింశెట్టి బాలాజీ, సింగూలూరి వీర్రాజు, చిట్రోజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ప్రజారోగ్యాన్ని కాపాడుకుందాం

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 21 (ప్రజా వీక్షణం)**

యోగాతో ప్రజారోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ యోగాభ్యాసంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఛత్రపతి శివాజీ సెంటర్ లో ఆదివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఏసుబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలు,





అధికారులతో కలిసి ఆయన యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేయాలని, ఒక నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని చెప్పారు. పట్టణంలో ప్రధాన కూడళ్లు అన్నిటిని వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్నారు. చత్రపతి శివాజీ కూడలి నుంచి రోడ్డును విశాలంగా నిర్మించి జాతీయ రహదారికి అనుసంధానం చేస్తామని తెలిపారు. అన్ని ప్రాంతాల్లోనూ అందుబాటులో ఉండే విధంగా యోగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పి4లో భాగంగా సుమారు కోటి రూపాయల వ్యయంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు, పురుషులు వేరువేరుగా చేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ప్రధాని మోదీ ఆరోగ్య భారతదేశం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో యోగాంధ్ర, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు బృహత్తర కార్యక్రమాలు చేపట్టారన్నారు. స్థానికంగా ఆరోగ్య తాడేపల్లిగూడెం సాధనకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద కార్యకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎం.సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, పట్నాల రాంపండు,అధికారులు, కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# డోలరోహరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**దేవరకద్ర జూన్ 21 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన యూత్ నాయకులు చల్మారెడ్డి కూతురి డోలారహణా కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
22 సోమవారం, జూన్ 2026
www.prajaveekshanam.in


## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

రుద్రంగి, జూన్-21 (ప్రజా వీక్షణం)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రుద్రంగి ప్రభుత్వ పాఠశాల లోమైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వాకర్స్, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని, యోగ ఒకరోజు కాకుండా ప్రతిరోజు చేస్తే అందరికి ఆరోగ్యంగా ఉంటుందని సూచించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం యోగా అని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు.అన్ని వయస్సుల వారు యోగ అలవాటు చేసుకోవాలని సూచించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జరుపుకోవడం భారతీయ సంస్కృతికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం , విద్యార్థులు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటే ఏకాగ్రత పెరిగి విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు.యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం అలవాటు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులు ఎగరాప్ లింబాద్రి మేకల రాజేందర్ గుగ్గిళ్ళ తిరుపతి గౌడ్ దయ్యాల పెద్దలు బట్టు భూమేష్ తదితరులు పాల్గొన్నారు





## అల్లీపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

(ప్రజా వీక్షణం) రాయికల్ జూన్ 21

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అల్లిపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో యోగా దినోత్సవం వేడుకలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకల్లో యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీధర్ చిన్నారులతో వివిధ రకాల యోగ ఆసనాలు వేసి వాటి ద్వారా జరిగే ప్రయోజనాలను తెలియజేసి వాటిని ప్రతిరోజు పాటిస్తే వాటి ద్వారా చాలా మేలు జరుగుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ స్థానిక ఎనిమిదవ వార్డ్ మెంబర్ రాజ్ కుమార్ యోగా ఇన్స్ట్రక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.




## నాగారం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### నలుగురు అరెస్ట్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)

హసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామంలో బహిరం గంగా డబ్బులతో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తు లను హసన్‌పర్తి పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లు, పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, హెడ్ కానిస్టేబుల్ డి. యాదగిరి, కానిస్టేబుళ్లు ఇ. మహేందర్, బి. సతీష్‌లు పెట్రోలింగ్ నిర్వ హిస్తుండగా నాగారం గ్రామం లోని గాంధీ విగ్రహం సమీపం లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది.దీంతో పోలీసులు సాయంత్రం 4:15 గంటల ప్రాంతంలో దాడి నిర్వహించి, పారిపోవడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు.అరెస్టు అయిన వారిలో బండారి మొగిలి (52), బండారి మొగిలి (40), గన్నారపు సాంబయ్య (50), మేకల సాంబయ్య (48) ఉన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.800 నగదు, మూడు మొబైల్ ఫోన్లు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సాక్షుల సమక్షంలో స్వాధీనం ప్రక్రియ పూర్తి చేసి, నిందితులపై కేసు నమోదు చేసి హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించా రు. ఈ కేసును ఎస్ఐ ఎస్. రవి నమోదు చేశారు. సమాజంలో శాంతిభద్రతల కు విఘాతం కలిగించే జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

సుల్తానాబాద్, జూన్-21(ప్రజా వీక్షణం)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన వాకర్స్, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు మురళీధర్, దేవరకొండ ప్రకాష్, కోడెం అజయ్, వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక కౌన్సిలర్ లు పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని, యోగ ఒకరోజు కాకుండా ప్రతిరోజు చేస్తే అందరికి ఆరోగ్యంగా ఉంటుందని సూచించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం యోగా అని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు.అన్ని వయస్సుల వారు యోగ అలవాటు చేసుకోవాలని సూచించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జరుపుకోవడం భారతీయ సంస్కృతికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, విద్యార్థులు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటే ఏకాగ్రత పెరిగి విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు.యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం అలవాటు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సామూహికంగా యోగా సాధన నిర్వహించి ఆరోగ్య అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆరోగ్య పరిరక్షణ, ఫిట్‌నెస్‌పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కందునూరి సమతా కుమార్, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్యగౌడ్, గాదాసు మంజుల రవీందర్,వాకర్స్ , అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు చొప్పరి సుమన్ ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్ కోశాధికారి కామణి శ్రీకాంత్ గౌరవ అధ్యక్షులు అమిరి శెట్టి రాజలింగం, ముఖ్య సలహాదారులు చిలగాని లక్ష్మణ్ మాదర బోయిన రాజేంద్రప్రసాద్, సాదుల సుగుణాకర్ సహాయ కార్యదర్శి కొలిపాక రవీందర్, క్రీడా కోచ్ వెంకటేష్,జాయింట్ సెక్రెటరీ ఎలిగేటి రమేష్, లీగల్ అడ్వైజర్, కోడెం అజయ్, గుడ్ల వెంకటేష్, ప్రచార కార్యదర్శి సుంక వేణు, కార్యవర్గ సభ్యులు, బూడిద స్వామి మద్దెల కొమురయ్య సల్కం శ్రీనివాస్ శ్రీగిరి సుధాకర్, ఉల్లంగుల శ్రీనివాస్, దర్శనాల, రామచంద్రం, రామకృష్ణ, భైరగోని ప్రభాకర్ వాకర్ సభ్యులు, ఎలగందుల మల్లేశం, అడ్వకేట్ ఆవుల శివ, పోడేటి వెంకటేష్, రమణ, కట్ల రాజమౌళి ఎండి ఖాసిం బాలసాని శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, బిక్షపతి, కట్ల శ్రీనివాస్, లింగమూర్తి, సీనియర్ క్రీడాకారుడు ఎం డి ముస్తఫా,అమిరి శెట్టి తిరుపతి, గంధం రాజేష్, గడ్డం శ్రీనివాస్, పిడుగు పోచాలు, కలగూర విజయ్ కుమార్, శ్రీశైలం, వెంకటపతి, రాఘవులు, కొమురవెల్లి ప్రభాకర్, ఎల్లయ్య, సతీష్ రావు, అంతటి సంతోష్, సిరిపురం రమేష్, ఎల్లయ్య, కందుల శ్రీనివాస్, స్థానిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, యువకులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..







## వాకర్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

(ప్రజా వీక్షణం) రాయికల్ జూన్ 21

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలో ఆదివారం ఉదయం వాకర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాలను చేయించారు ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరం మనసు ఆలోచనలతో అద్భుతమైన మార్పు వస్తుందని, శారీరక దృఢత్వం, మానసిక ఒత్తిడిని జయించి ప్రశాంతత దొరుకుతుంది. ప్రతిరోజు క్రమపద్ధతిలో యోగా సాధన చేయడం వలన ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో మ్యాకల రమేష్, దాసరి గంగాధర్, వెంకటి పంతులు,నరేష్, రాజేందర్, సంతోష్, వెంకటేశ్వర్లు, స్వామి, ఉమా శంకర్, రాజేష్ పాల్గొన్నారు.





## ఎన్ఐటీ వరంగల్‌లో సీటు సాధించిన విద్యార్థికి వాకర్స్ మిత్రుల ఆర్థిక సహాయం

- రూ.80 వేల చెక్కు అందజేత..
- విద్యకు అండగా నిలిచిన వాకర్స్ మిత్రులు

పెద్దపల్లి జిల్లా: 21 జూన్ (ప్రజా వీక్షణం)

ఎన్ఐటీ వరంగల్‌లో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సులో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి కీర్తి చరణ్‌కు కళాశాల ఫీజు, హాస్టల్ ఫీజుల నిమిత్తం జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వాకర్స్ మిత్రులు ఆర్థిక సహాయం అందించారు. వాకర్స్ మిత్రుడు దాసరి రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ సభ్యులు కురుమ శ్రీనివాస్ (సోని బిల్డర్స్), నామని శ్రీనివాస్ (అశోక గ్రూప్), ఓదెల శ్రీనివాస్ (పోలీస్)తో పాటు ఇతర వాకర్స్ మిత్రులు కలిసి విద్యార్థికి రూ. 80,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థికి శు భాకాంక్షలు తెలియజేసి, విద్య కోసం ముందుకు వచ్చి సహకరించిన వాకర్స్ మిత్రులను అభినందించారు. విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటు అందించడం సమాజానికి ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వాకర్స్ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సహాయం చేసిన వాకర్స్ మిత్రులు, ఇతర దాతలకు వాకర్ సభ్యుడు బోడుకల రాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు

### తెలంగాణ సిద్ధాంతకర్త ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ

జనగామ జిల్లా, జూన్ 21 (ప్రజా వీక్షణం)

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ప్రొఫెసర్ కె. జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేందర్ చారి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ నాలుగు దశాబ్దాల పాటు నిరంతర పోరాటం చేశారని కొనియాడారు. "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే మూడు అంశాల చుట్టూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక


# భారతదేశ గతినే మార్చిన మహనీయుడు మోదీ

- మోదీ వచ్చాక కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయిస్తున్నారు
- ఈశాన్య రాష్ట్రాల ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచారు
- సరిహద్దులను ఫెన్సింగ్ నిర్మించి డ్రగ్స్, అక్రమ ఆయుధాలు రాకుండా అడ్డుకుంటున్నాం
- రోహింగ్యాలు, అక్రమ వలసదారులంతా 2014కు ముందు వలస వచ్చిన వాళ్లే
-మోదీ పాలనలో అక్రమ చొరబాట్లను అడ్డుకున్నాం
-ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
-బంగ్లా, పాకిస్తాన్ నుండి వలస వచ్చిన ముస్లిం ఓట్లను తొలగిస్తే తప్పేంటి?
-బెంగాల్ లో ఆ ఓట్లను మాత్రమే తొలగించాం
-ప్రజా తీర్పుతోనే అక్కడ బీజేపీ పాలన వచ్చింది
-ముస్లింలారా... మీ ఓట్లు ఉండేలా చూసుకోండి
-మోదీ పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
-దేశ సుస్థిర పాలనకు మద్దతివ్వండి
-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు
- కరీంనగర్ లో "మేధావుల సదస్సు"కు హాజరైన కేంద్ర మంత్రి

**కరీంనగర్ బ్యూరో (ప్రజా వీక్షణం)**

12 ఏళ్ల పాలనలో భారత దేశ గతినే మార్చేసిన మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. 12 ఏళ్ల మోదీ పాలన ఒక్క అవినీతికి తావులేకుండా సుస్థిర పాలనతో భారత్ ను అగ్ర రాజ్యాల సరసన చేర్చి భారతదేశ గతినే మార్చేశారని అన్నారు. డిజిటల్ ఇండియా విషయంలో విప్లవం సృష్టించారన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలోనూ సునామీ సృష్టించారని చెప్పారు. సామాన్య ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మోదీ అని కొనియాడారు. కిసాన్ సమ్మాన్ నిధి, ఎరువుల సబ్సిడీ, కిసాన్ క్రెడిట్, ఇన్సూరెన్స్, భూసార పరీక్షలతో రైతుల జీవితాలను మార్చే దిశగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. దేశంలోకి వచ్చిన రోహింగ్యాలు, అక్రమ చొరబాటుదారులంతా 2014కు ముందు వలస వచ్చిన వాళ్లేనని చెప్పారు. మోదీ పాలనలో అక్రమ చొరబాట్లపై ఉక్కుపాదం మోపారన్నారు. సర్ పేరుతో ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. బంగ్లా, పాకిస్తాన్ నుండి బెంగాల్ కు అక్రమంగా వలస వచ్చిన ముస్లిం ఓట్లను తొలగిస్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణలోనూ నిజమైన పౌరుడి ఓట్లను తొలగించే అవకాశమే లేదన్నారు. ముస్లింలుసహా ప్రతి ఒక్కరూ తమ ఓటు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అక్రమ చొరబాటుదారుల ఓట్లను, దొంగ ఓట్లను కచ్చితంగా తొలగించాల్సిందేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో నిర్వహించిన "మేధావుల సదస్సు"లో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, ఎల్ఐసీ సౌత్ జోన్ అధ్యక్షులు రాజయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... ఒక ప్రభుత్వ పాలనను, దేశ ప్రధాని నాయకత్వ సామర్థ్యాన్ని చరిత్ర ఎలా అంచనా వేస్తుంది? ఆ పాలనకు ముందు 1. భారత్ ఎట్లుండే... ఇప్పుడెట్లా మారింది? 2. ప్రపంచమంతా భారత్‌ను ఎలా చూస్తోంది? 3. ఆ పాలనవల్ల సాధారణ పౌరుడి జీవితం ఏమైనా మారిందా? దేశ దిశ-దశను మార్చగలిగిందా? ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచగలిగిందా? అనేది ముఖ్యం. చరిత్రలో ఎంతో మంది ప్రధానులు ప్రభుత్వాలను నడిపారు. టర్మ్ అయిపోగానే వెళ్లిపోయారు. కానీ దేశ దిశ దశను మార్చిన మహానాయకుడు ఎవరంటే కచ్చితంగా మోదీనే. భారత్ పేరు వింటే అభివృద్ధి చెందుతున్న దేశమనే ఇన్నాళ్లు చెప్పుకున్నాం. కానీ మోదీ పాలనలో "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించింది. ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేరుకుంది. నాడు ప్రపంచ దేశాలకు భారత్ అంటే చులకన. నేడు రెడ్ కార్పెట్ పరిచి మన ప్రధానికి విదేశాలకు సెల్యూట్ చేసే పరిస్థితి వచ్చింది. 2014కు ముందు యూపీఏ పాలనంతా 2జీ స్కాం, 3జీ స్కాం, బొగ్గుసహా రోజుకో అవినీతి కుంభకోణమే. పంచభూతాలను అవినీతిమయం చేశారు. బలహీనమైన ప్రధాని. బలహీనమైన నిర్ణయాలు , విధాన నిర్ణయాల్లో శూన్యత, ప్రపంచ వేదికపై అత్యంత పరిమిత ప్రభావం భారత్ ది. ఎన్డీఏ 12 పాలనలో పరిస్థితి పూర్తిగా మారింది. అవినీతిరహిత పాలన కొనసాగుతోంది. బలమైన ప్రధానమంత్రి ఉన్నారు. విధాన నిర్ణయాల్లో తెగువ చూపుతున్నారు. ప్రపంచ రాజకీయాల్లో కీలక శక్తిగా భారత్ ఎదిగింది. దూరదృష్టి, ధైర్యం, మోదీ నాయకత్వమే కారణం. ప్రధాని పదవి అంటే కొన్ని కుటుంబాలకే పరిమితం అనే స్థితినుండి సామాన్యుడు కూడా ప్రధాని కావొచ్చని నిరూపించిన నేత మోదీ. సామాన్యుడి సాధించిన విజయాలను విశ్లేషిస్తే....1. పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చారు. 81 కోట్ల మందికి ఉచిత ఆహార భద్రత... 15 కోట్ల ఇళ్లలో టాయిలెట్లు... 11 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చాం. 4 కోట్ల ఇండ్ల నిర్మాణం పూర్తి. మరో 3 కోట్ల ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం. ప్రతి ఇంటికి తాగునీరు... 58 కోట్ల జన్ ధన్ ఖాతాలు... ఇవన్నీ పేదవాడి జీవితానికి గౌరవం తెచ్చాయి. 2.

. డిజిటల్ ఇండియా ప్రపంచానికి భారత మోడల్. నాడు బ్యాంకు ఖాతాయే లేని పేదవాడు ఇయాళ మొబైల్ ఫోన్‌తో నేరుగా ప్రభుత్వ నిధులు పొందుతున్నాడు. లావాదేవీలన్నీ ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎంతో జరుపుతున్నారు. 3. అవినీతి నియంత్రణ...కాంగ్రెస్ పాలనలో "ఢిల్లీ నుంచి రూపాయి పంపితే పేదవాడికి 15 పైసలే చేరేది... ఐదీతో సంక్షేమ పథకాల డబ్బు నేరుగా లబ్ధిదారుడి ఖాతాలోనే జమ. నో బ్రోకర్స్.. నో కరప్షన్... జేఏఎంతో(జన్ ధన్-ఆధార్-మొబైల్) ద్వారా ఏకంగా 51 లక్షల కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ చేసి అవినీతి రహిత వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత మోదీగారిదే. 4. పపంచ వేదికపై భారత గౌరవం....ప్రపంచ రాజకీయాల్లో "జీ హుజూర్" అనే స్థాయి నుండి అగ్ర రాజ్యాల "నిర్ణయాలను సైతం ప్రభావితం చేసే దేశం"గా భారత్ మారింది. +20 అధ్యక్షత, అంతర్జాతీయ సౌర కూటమి, గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించాం. విదేశాల్లో యుద్దాలు జరిగితే ఆపి భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చినం. 5. జాతీయ భద్రత..... భారత్ శాంతిని కోరుకుంటుంది. కానీ బలహీనత కాదు. అంతర్గత భద్రతకు భంగం కలిగించే అసాంఘిక శక్తులను కూకటి వేళ్లతో పెకలించి వేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదేవ్, పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి దాడులతో ఉగ్రవాదానికి వార్నింగ్ ఇచ్చి సత్తా చాటాం. 6. ఆత్మనిర్భర్ భారత్.... దిగుమతుల స్థాయి నుండి స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదంతో విదేశాలకు వస్తువులను ఎగుమతి చేసే స్థాయికి వచ్చాం. ఆత్మనిర్భర భారత్ పేరుతో 20 లక్షల కోట్లు కేటాయించి 2 లక్షల స్టార్టప్ లు, కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. 2014 లో కేవలం 2 మొబైల్ కంపెనీలు ఉంటే నేడు 300 కు పైగా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటు. మౌలిక సదుపాయాల బడ్జెట్‌ను 2 లక్షల కోట్ల నుండి 12 లక్షల 20వేల కోట్లకు పెంచినం. 7. .మౌలిక సదుపాయాల విప్లవం సృష్టించాం. రోడ్లు, రైల్వేలు, విమాన రంగాల్లో పెను మార్పులు తెచ్చారు. 2014 నాటికి రోడ్ల బడ్జెట్ 31 వేల కోట్లుంటే నేడు ఏటా 3 లక్షల కోట్లు కేటాయిస్తున్నారు. 12 ఏళ్లలో 91 వేల కి.మీ.కు పైగా హైవేల నిర్మించారు. డొక్కు రైళ్లు, కంపు కొట్టే టాయిలెట్ల నుండి వందే భారత్ యుగం తీసుకొచ్చారు. అమృత్ భారత్ పేరుతో రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. 2014లో మెట్రో రైళ్ల నెట్‌వర్క్ 248 కి.మీ మాత్రమే... 2026 నాటికి 1,155 కి.మీలకు విస్తరించారు. గతంలో దేశంలో 74 ఆపరేషనల్ ఎయిర్‌పోర్టులుంటే నేడు 165 ఎయిర్‌పోర్టుల ఏర్పాటు చేసినం. చిన్న పట్టణాలకు ఎయిర్ కనెక్టివిటీ సౌకర్యం కల్పిస్తున్నారు. విమానాశ్రయాల విస్తరణ కోసం 1 లక్షా 40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు. చిన్న పట్టణాలకు కూడా విమాన సదుపాయాలు. యూపీఏ హయాంలో 2014న మౌలిక సదుపాయాలకు సుమారు 2 లక్షల కోట్లు ఖర్చు పెడితే...2026-27లోనే ఏకంగా 12.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా మౌలిక సదుపాయాలు నిర్మిస్తున్న దేశంగా భారత్ నిలిచింది. 8. రైతు సంక్షేమం....దాదాపు 10 కోట్ల మంది రైతుల ఖాతాల్లో 5 లక్షల కోట్ల పీఎం-కిసాన్ నిధి జమ. పంటల బీమా, ఎరువుల సబ్సిడీ పేరిట రైతు కుటుంబాలకు ప్రత్యక్ష సాయం అందుతోంది. ఎరువుల సబ్సిడీ పేరుతో 12 లక్షల కోట్లు ఖర్చు. వడ్లు, పత్తిసహా పంటలకు కనీస మద్దతు ధర రెట్టింపు. 9. మహిళా సాధికారత.... ఉజ్వల కనెక్షన్లు, ముద్రా రుణాలు. స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళా రిజర్వేషన్ చట్టం... మహిళా అభివృద్ధి కేంద్రబిందువుగా చట్టాలు. ఇల్లు మంజూరు. మహిళా సాధికారత. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు......12 ఏళ్లలో 13 లక్షల కోట్ల రూపాయల ఖర్చు చేసినం. పన్నుల వాటా 1 లక్షా 18 వేల కోట్లు, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద 1 లక్ష కోట్లు ఇచ్చినం. కేంద్రమే వడ్డీ భరిస్తూ 50 ఏండ్ల వడ్డీ లేని రుణం కింద తెలంగాణకు దాదాపు 10 వేల కోట్ల సాయం. యూపీఏతో పోలిస్తే బడ్జెట్ ఏకంగా 20 రెట్ల పెంపు. 2014లో తెలంగాణకు రైల్వే బడ్జెట్ 258 కోట్లు. నేడు 5 వేల 5 వేల 336 కోట్లు కేటాయింపు. వంద శాతం రైల్వే లేన్ల విద్యుద్దీకరణ పూర్తి. 413 కోట్లతో చర్లపల్లి కొత్త టెర్మినల్ స్టేషన్‌ను నిర్మించినం. 40 రైల్వే స్టేషన్లు 'అమృత్ స్టేషన్లు'గా నిర్మాణం. 5 వందే భారత్ రైళ్లు ప్రయాణం. త్వరలో మరో 3 బుల్లెట్లు రైళ్లు ప్రయాణించబోతున్నాయి. తెలంగాణలో హైవేస్ విషయానికొస్తే.. 12 ఏళ్లలో 5 వేల కిలోమీటర్లకుపైగా హైవేల నిర్మాణం. 31 వేల కోట్లు ఖర్చు. భారత్‌మాల కింద 38 వేల 297 కోట్లతో 1,719 కిలోమీటర్ల మేర హైవే కారిడార్లను మంజూరు చేసినం. ఓవరాల్ గా హైవేల కోసమే కేంద్రం లక్షా 15 వేల కోట్లు ఖర్చు చేసింది. రైతాంగం, విద్య, వైద్య రంగాల విషయానికొస్తే.... నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేశారు. 1350 కోట్లతో బీబీనగర్ లో ఎయిమ్స్ (ఎయిమ్స్) ఏర్పాటు, ములుగులో ట్రైబల్ వర్సిటీ ఏర్పాటు. కాజీపేటలో 500 కోట్లతో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు. టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. 7 జిల్లాల్లో కొత్త నవోదయ విద్యాలయాల మంజూరు. 1 కోటి 32 లక్షల మందికి జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు తెరిపించినం. 'జల్ జీవన్ మిషన్' తో 53 లక్షల 90 వేల గ్రామీణ ఇండ్లకు సురక్షితమైన తాగునీటి సరఫరా చేసినం. పీఎం కిసాన్ కింద తెలంగాణలోని 30 లక్షల 40 వేల మంది రైతులకు ఏటా 6 వేల చొప్పున చెల్లింపు. 11 లక్షల 80 వేల మందికి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినం. ఉపాధి కోసం ముద్రా స్కీమ్ కింద 86 వేల 8 వేల కోట్లకు పైగా రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. తెలంగాణే కాదు... అన్ని రాష్ట్రాల అభివృద్ధికి మోదీగారు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారు. కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు ఈశాన్య రాష్ట్రాలకే. వారసత్వ రాజకీయాలకు భిన్నం. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ప్రధాని అయితే దేశాన్ని ఎంత క్రమశిక్షణతో నడపవచ్చో మోదీ గారు నిరూపించారు. కారణ జన్ముడు మోదీగారికి భగవంతుడి ఆశీస్సులు పుష్కలంగా దక్కాలి. వడ్ల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై దుష్ప్రచారం చేస్తోంది. వాస్తవానికి ప్రతి గింజను కేంద్రమే కొంటోంది. రాష్ట్ర ప్రభుత్వం మధ్య దళారి మాత్రమే. కొనుగోలు చేసి కేంద్రానికి అప్పగించినందుకు కమీషన్ కూడా చెల్లిస్తున్నాం. అయినా వడ్లు కొనడం లేదని చెప్పడం బాధాకరం. వాస్తవానికి పంట చేతికొచ్చే సమాయానికి ముందే కేంద్రం ప్రతి రాష్ట్రం నుండి వడ్ల కొనుగోలుపై ప్రతిపాదనలు కోరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మేరకే వడ్లను కొనుగోలు చేస్తోందన్నారు. ప్రతిపాదనలు సరిగా పంపకుండా కేంద్రంపై నెపం నెట్టడం దుర్మార్గం. ఈ నేపథ్యంకోరుతున్న 12 ఏళ్ల పాలనలో దేశానికి జరిగిన మేలును సామాన్య ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలని కోరుతున్నా. మోదీ పాలనకు బహిరంగంగా మద్దతిచ్చి ఆశీర్వదించండి. ఈ దేశ భవిష్యత్తు కోసం, సుస్థిర పాలన కోసమైనా మోదీగారికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని మేధావులను కోరుతున్నా...





# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భాగ్యనగర్ కు చెందిన మహిళలు యోగా దినోత్సవం స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్లో వివిధ యోగ ఆసనాలతో ఘనంగా నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఈ యోగ ఆసనాల ద్వారా బీపీ షుగర్ థైరాయిడ్ వంటి అనారోగ్యానికి సంబంధించిన రోగాలు రావు.. ఈ ఆసనాల ద్వారా శరీరం ఫిట్నెస్ కూడా పెరుగుతుంది.. ఉల్లాసమైన ఆరోగ్యం పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఆర్ఎస్ఎస్ శంకరప్రసాద్ రెడ్డి గత 20 సంవత్సరాల నుండి ఉచిత యోగ నిర్వహిస్తున్నారు.. వీరికి భాగ్యనగర్ కాలనీ మహిళా మణులు ఈ యోగా డే సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




# సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశం కోసం ఎదురుచూపు

## ప్రజా పాలన ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

**చిట్యాల జూన్ 21 (ప్రజా వీక్షణం)**

చిట్యాల మండలం నైన్ పాక గ్రామానికి చెందిన నిరుపేద రేపాల ఎల్లమ్మ, సమ్మయ్య ల, చిన్న కూతురు రేపాల గౌతమి, ఐదవ తరగతి నుండే పాటలు పాడటం అంటే ఎంతో ఇష్టపడేది పాఠశాలలో అటు కళాశాలలో ఏ వేదిక మీదనైనా గౌతమి పాట పాడింది అంటే ప్రథమ బహుమతి కొట్టాల్సిందే. అటువంటి రేపాల గౌతమి, మహిళలపై అత్యాచారాలు, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వంటి కార్యక్రమాలలో పాల్గొని మెమొంట్లో అందుకుని. తెలంగాణ ఉద్యమంలో ఉగ్రూతలగుతున్న సమయంలో తన ఆటపాటల ద్వారా ప్రజల్ని చైతన్య పరుస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియలో గోసి గొంగడి ధరించి కాళ్లకు గజ్జలు కట్టుకొని తెలంగాణ ధూంధాం వేదికల మీద గౌతమి గొంతు విప్పి పాటలు పాడుతుంటే ప్రజలు మైమరిసిపోయేవారు అటువంటి రేపాల గౌతమి,ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ కే కేశవరావు. కమిటీ సభ్యులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్. లాంటి మహా గొప్ప నాయకులు స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన రేపాల గౌతమికి సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశం కల్పించాలి అదుకొవాలి అని వేడుకుంటున్నది.




# యోగాతో శరీరానికి శక్తి - మనసుకు ప్రశాంతత - జిల్లా జడ్జి ఎస్ శివకుమార్

**కరీంనగర్ లీగల్ (ప్రజా వీక్షణం)**

యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక ప్రశాంతతను పెంపొందించి జీవితంలో సమతుల్యతను సాధించడానికి సహాయపడుతుందని జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని , కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవన సముదాయంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా జిల్లా జడ్జి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులుగా న్యాయవాది మారోజు రామకృష్ణ చారి వ్యవహరించగా, న్యాయ మూర్తులు ఎన్. సంతోష్ కుమార్ , ఏ. నీరజ, సి. పావని, చిరాగ్ మెహతా , బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బి శివ కుమార్, బి గీత రాణి, యస్ దేవా కిషన్, బి స్వామి, బి శ్రీకాంత్, అనురాధ, సీనియర్ న్యాయవాదులు డి మల్లయ్య, పి ప్రభాకర్ రావు, జి స్వరాజ్ బాబు, పి రాజన్న, ఇ రాజ రెడ్డి, వేణు గోపాల్, జూనియర్, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
22 సోమవారం, జూన్ 2026
www.prajaveekshanam.in


# కుడా ఆధ్వర్యంలో ప్లాట్లు ఫ్లాట్ల వేలం.. విశేష స్పందన

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రం, అంబేద్కర్ భవన్ సమీప ప్రాంతాల్లోని ప్లాట్లు, ఫ్లాట్ల బహిరంగ వేలం ఆదివారం నిర్వహించారు. కుడా వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సమక్షంలో జరిగి న వేలానికి బిడ్డర్ల నుంచి విశేష స్పందన లభించింది. బాలసముద్రంలోని 8 కమర్షి యల్ ప్లాట్లలో 6 ప్లాట్లు విక్ర యమయ్యాయి. గజానికి కనీస ధర రూ. 50 వేలుగా నిర్ణయించగా, వేలంలో రూ. 66 వేల నుంచి రూ. 97 వేల వరకు ధర పలికింది. అంబే ద్కర్ భవన్ సమీపంలోని 3 రెసిడెన్షియల్ ఫ్లాట్లలో 2 ఫ్లాట్లు చదరపు అడుగుకు రూ. 4,200 చొప్పున విక్ర యమయ్యాయి. విజయ వంతమైన బిల్డ్ ర్లకు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అలాట్ మెంట్ పత్రాలు అందజేశారు పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలంపాటల ద్వారా కుడా కు ఆదాయం సమకూరడం తో పాటు ప్రజలకు మెరుగైన పెట్టుబడి అవకాశాలు లభి స్తున్నాయని ఆయన తెలిపారు.





# హసన్‌పర్తి శ్మశాన వాటిక లో పేకాట స్థావరంపై దాడి

**- 8 మంది అరెస్ట్**

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్‌పర్తి గ్రామ శ్మశాన వాటిక వద్ద డబ్బులతో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించి ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలి పారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆదివా రం మధ్యాహ్నం నిర్వహించి న దాడిలో నింది తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 2,000 నగదు, నాలుగు మోటార్ సైకిళ్లు, 52 పేకాట ముక్కల ను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగు తున్నాయని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. చట్టవిరుద్ధమైన జూదం, పేకాట వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ హెచ్చరించారు.

# సుల్తానాబాద్‌లో బార్ అసోసియేషన్, పోలీస్ శాఖ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

**సుల్తానాబాద్ జూన్ 21 (ప్రజా వీక్షణం)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ పోలీస్ శాఖల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మ్యాచ్‌లు ఉత్సాహభరిత వాతావరణంలో, క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ సాగాయి. సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ తరఫున అధ్యక్షులు అడ్వకేట్ వి. రవీందర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించగా, పోలీస్ శాఖ తరఫున సుల్తానాబాద్ సీఐ శ్రీ రంజిత్ రావు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించారు. జరిగిన రెండు మ్యాచ్‌లలో ఒక మ్యాచ్‌లో పోలీస్ శాఖ జట్టు విజయం సాధించగా, మరో మ్యాచ్‌లో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ జట్టు గెలుపొందింది. ఇరు జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అంతేకాకుండా ఆయన బార్ అసోసియేషన్ జట్టు తరఫున ఆడి తన ప్రతిభతో ఆకట్టుకుని "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్"మ్యాన్ ఆఫ్ ది సిరీస్" అవార్డులను కైవసం చేసుకున్నారు. మరో మ్యాచ్‌లో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, సుల్తానాబాద్ ఎస్ఐ, ఎలిగేడు ఎస్ఐ, జూలపల్లి ఎస్ఐ, పెద్దపల్లి ఎస్ఐ, పెద్దపల్లి సీఐ, ఇతర పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. న్యాయవాదులు, న్యాయవ్యవస్థ పోలీస్ శాఖల మధ్య స్నేహ సంబంధాలు, పరస్పర సహకారం, ఐక్యతను మరింత బలోపేతం చేసిన ఈ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు అందరి ప్రశంసలు అందుకున్నాయి. క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది..



# అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించిన ప్రగతి పాఠశాల









**ఆదిలాబాద్ జిల్లా జూన్ 21 (ప్రజా వీక్షణం)**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రగతి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగ ణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. కార్య క్రమంలో భాగంగా విద్యార్థులు తాడా సనం, వజ్రాసనం, భుజంగాసనం, వృక్షాసనం, ప్రాణాయామం తదితర యోగా సాధనలను అభ్యసించారు. యోగా గురువుల మార్గదర్శకత్వంలో ఆసనాల ప్రాముఖ్యతను తెలుసు కుంటూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రవీణ్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవన శైలిలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులు యోగా అలవాటు చేసుకుంటే ఆరోగ్య వంతమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లా డుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడు తుందని, ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల ఏకాగ్రత పెరగడంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం అనంతరం యోగా వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

# డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఘనంగా యోగా దినోత్సవం

**- యోగాతో ఆరోగ్యం, ఆయుస్సు వృద్ధి**

**- ఉద్యాన విశ్వ విద్యాలయం ఉప కులపతి దనుంజయరావు**





**తాడేపల్లిగూడెం ప్రతినిధి జూన్ 21 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకుల పతి డాక్టర్ కట్టుపల్లి ధనుంజయరావు హాజరయ్యారు. ఆయన విద్యార్థులు, అధ్యాపకులతో కలసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి దనుంజయరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, గత 12 ఏళ్లుగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారదేశానిదేనన్నారు. విద్యార్థులు యోగాసనాలు చేయడం ఒక క్రమమైన అలవాటుగా మార్చుకోవాలని, తద్వారా ఆరోగ్యం, ఆయుష్షు వృద్ధి చెందుతాయని వివరించారు. తణుకు పట్టణానికి చెందిన యోగా శిక్షకురాలు కుమారి కార్తీక ఉషశ్రీ దుర్గా విద్యార్థులకు యోగా భ్యాసం చేయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉద్యాన కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ఉపకులపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ సంచాలకురాలు డాక్టర్ సీహెచ్. రూత్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ డాక్టర్ సి. మధుమతి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చలపతిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ చెన్న కేశవులు, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ ప్రణతి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఊరూరా వాసవి సేవా భేరి

**సుల్తానాబాద్ జూన్-21 (ప్రజా వీక్షణం)**

సమాజ సేవే పరమోన్నత ధర్మమనే సంకల్పంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఊరూరా వాసవి సేవా భేరి కార్యక్రమంలో భాగంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలో "డాన్ టు డస్క్" సేవా కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నిరంతరాయంగా సాగిన ఈ సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్ సుల్తానాబాద్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమానికి హాజరైన అంతర్జాతీయ, జిల్లా స్థాయి నాయకులకు క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసవి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పురోహితులు వల్లకొండ మహేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను ప్రత్యేకంగా సన్మానించారు. సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ధర్మశాస్త్ర గోశాలలో పశువులకు పశుగ్రాసం పంపిణీ చేశారు. అలాగే వృద్ధాశ్రమం మానసిక వికలాంగుల కేంద్రంలో నివసిస్తున్న వారికి ప్రథమ చికిత్స కిట్లను అందజేసి వారి ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచీలను విరాళంగా అందించడంతో పాటు రక్తదాతల ఫోన్ నంబర్లు, అత్యవసర సేవల నంబర్లతో కూడిన స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. ప్రజల్లో అత్యవసర సేవలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి తదితర రద్దీ ప్రదేశాల్లో అత్యవసర ఫోన్ నంబర్ల వివరాలతో కూడిన సమాచార బోర్డులను ఏర్పాటు చేశారు. సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న ఐదుగురు వాసవి విశిష్ట వాలంటీర్లను ఎంపిక చేసి వారిని అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలు, బాలురను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐఈసి అధికారి మాశెట్టి ఉపేందర్ పాల్గొనగా, ముఖ్య అతిథిగా జైన ఆర్చనరాజ్ హాజరయ్యారు. అంతర్జాతీయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అల్లంకి లింగమూర్తి, రీజియన్ చైర్‌పర్సన్ రాచమల్ల గాయత్రి, రీజియన్ సెక్రటరీ పాల్తెపు శ్రీలత, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ కాసం సత్యనారాయణ, జిల్లా ఇన్‌చార్జ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ బాదం వాణి, జోన్ చైర్మన్ అల్లంకి హరీష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి రవీందర్, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రవణ్ కుమార్, కోశాధికారి పుల్లూరి రమేష్, వాసవి వనితా క్వీన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శి నార్ల మాధవి, కోశాధికారి కొమురవెల్లి చంద్రకళ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, వాసవి మాత ఆలయ చైర్మన్ చకిలం మారుతి, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ప్రజావీక్షణం
దినపత్రిక





JUNE
22
బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు
మా అన్న
కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి గారికి
ఇవే మా హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
TEAM KSR



# ట్రై సిరీస్ ఛాంపియన్ భారత్-ఏ... ఫైనల్లో శ్రీలంకపై ఘనవిజయం

శ్రీలంక వేదికగా జరిగిన ట్రై సిరీస్‌ను భారత్ 'ఏ' జట్టు కైవసం ఫైనల్లో శ్రీలంక 'ఏ' జట్టుపై 66 పరుగుల తేడాతో విక్టరీ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 29 బంతుల్లో 94 పరుగులతో విధ్వంసం లిస్ట్ ఏ క్రికెట్‌లో 11 బంతుల్లోనే వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డు యశ్ ఠాకూర్, విప్రాజ్ నిగమ్ లకు చెరో మూడు వికెట్లు శ్రీలంక గడ్డపై జరిగిన ట్రై నేషన్ 'ఏ' సిరీస్‌ను భారత్ 'ఏ' జట్టు కైవసం చేసుకుంది. దంబుల్లా వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక 'ఏ' జట్టుపై 66 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ (94; 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి భారత భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు. అనంతరం బౌలర్లు కూడా సమష్టిగా రాణించడంతో భారత్ సునాయాసంగా ట్రోఫీని అందుకుంది. ఛేదనలో శ్రీలంక పోరాటం 378 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే గట్టి దెబ్బ తగిలింది. భారత పేసర్ యశ్ ఠాకూర్ తన తొలి స్పెల్‌లోనే అవిష్క ఫెర్నాండో, నిరోషన్ డిక్వెల్లా, నువనిదు ఫెర్నాండో వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ చేర్చి శ్రీలంక టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఈ దశలో సదీర సమరవిక్రమ (52), వనుజ సహన్ (62) అర్ధ శతకాలతో ఆదుకునే ప్రయత్నం చేశారు. సహన్‌కు తోడు విజయకాంత్ వియస్కాంత్ (39) కూడా వేగంగా ఆడినా, భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో శ్రీలంక ఛేదన ఎప్పుడూ లక్ష్యం దిశగా సాగలేదు. చివరకు 47.1 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి పాలైంది. సూర్యవంశీ విధ్వంసం.. భారత భారీ స్కోరు ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక 'ఏ' జట్టు బౌలింగ్ ఎంచుకుంది. అయితే, వారి నిర్ణయం తప్పని భారత ఓపెనర్లు నిరూపించారు. ముఖ్యంగా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించింది. కేవలం 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి లిస్ట్ ఏ క్రికెట్‌లో వేగవంతమైన అర్ధ శతకం నమోదు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ప్రియాంశ్ ఆర్య (39)తో కలిసి తొలి వికెట్‌కు కేవలం 8.5 ఓవర్లలోనే 132 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. శతకానికి కేవలం 6 పరుగుల దూరంలో సూర్యవంశీ ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ తిలక్ వర్మ (67), రుతురాజ్ గైక్వాడ్ (40), కుమార్ కుశాగ్ర (36) రాణించారు. చివర్లో అనుకుల్ రాయ్ (39; 15 బంతుల్లో) మెరుపులు మెరిపించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 377 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్ విజయం బ్యాటింగ్‌లో సూర్యవంశీ విధ్వంసానికి తోడు, బౌలర్లు కూడా రాణించడంతో భారత్‌కు విజయం సులువైంది. శ్రీలంక పతనాన్ని శాసించిన యశ్ ఠాకూర్, విప్రాజ్ నిగమ్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనుకుల్ రాయ్ రెండు వికెట్లతో రాణించాడు. టోర్నమెంట్‌లో నెమ్మదిగా ప్రారంభించినప్పటికీ, తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లు, ఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి భారత్ 'ఏ' జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ట్రోఫీని గెలుచుకుంది.



## లిస్ట్-ఎ క్రికెట్‌లో నయా వరల్డ్ రికార్డ్.. 11 బంతుల్లోనే వైభవ్ సూర్యవంశీ అర్ధసెంచరీ!

- దంబుల్లా వేదికగా శ్రీలంక 'ఎ' జట్టుతో ముక్కోణపు టోర్నీ
- ఫైనల్లో భారత్ 'ఎ' ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విశ్వరూపం
- లిస్ట్-ఎ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన అర్ధశతకం నమోదు
- 94 పరుగుల వద్ద సహాన్ అరాచ్చిగే బౌలింగ్‌లో అవుట్

భారత యువ క్రికెట్ సంచలనం, 15 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచం అబ్బురపడేలా సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. శ్రీలంకలోని రంగిరి దంబుల్లా అంతర్జాతీయ స్టేడియం వేదికగా శ్రీలంక 'ఎ' జట్టుతో జరుగుతున్న ముక్కోణపు సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో వైభవ్ లంక బౌలింగ్‌ను తుత్తినియలు చేశాడు. కేవలం 11 బంతుల్లోనే అర్ధ సెంచరీ మార్కును దాటి, లిస్ట్-ఎ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన అర్ధశతకాన్ని నమోదు చేసిన బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంక జట్టు నిర్ణయాన్ని తలకిందులు చేస్తూ.. వైభవ్ తన అటాకింగ్ బ్యాటింగ్‌తో స్టేడియం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లతో 94 పరుగులు చేసిన సూర్యవంశీ శ్రీలంక కెప్టెన్ సహాన్ అరాచ్చిగే బౌలింగ్‌లో వియాస్కాంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (24 బంతుల్లో 37)తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన సూర్యవంశీ కేవలం 6.3 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 104 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచాడు. ఐపీఎల్‌లో ఇప్పటికే సత్తా చాటిన ఈ బీహార్ కుర్రాడి దూకుడు ముందు కుగదాస్ మథులన్ వంటి లంక ప్రధాన బౌలర్లు సైతం చేతులెత్తేశారు. కెప్టెన్ తిలక్ వర్మ, సీనియర్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌లతో కూడిన భారత్ 'ఎ' జట్టు ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ టైటిల్ దిశగా దూసుకుపోతోంది. ఈ మ్యాచ్ కేవలం ఫైనల్ మాత్రమే కాకుండా ఇరు జట్ల మధ్య ఉన్న పాత పగలకు వేదికగా మారింది. జూన్ 15న జరిగిన లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక 'ఎ' జట్టు వివాదాస్పద రీతిలో సూపర్ ఓవర్ గెలిచిన అనంతరం వైభవ్‌ను రెచ్చగొట్టడం, ఆపై మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద ఘర్షణ జరగడం తెలిసిందే. ఆ ఘటనలో వైభవ్‌కు జరిమానా పడినప్పటికీ.. నేడు దానికి తన పవర్‌ఫుల్ బ్యాటింగ్‌తోనే లంకకు సమాధానం ఇచ్చి ప్రతీకారం తీర్చుకున్నాడు. లీగ్ దశలో అఫ్ఘనిస్థాన్‌పై 101 పరుగుల భారీ విజయం సాధించి ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్.. ఈ ఫైనల్లో లంకకు సొంత గడ్డపైనే చుక్కలు చూపిస్తోంది.



## ట్రై సిరీస్ ఫైనల్లో సూర్యవంశీ విధ్వంసం.. శ్రీలంక-ఏ ముందు 378 పరుగుల భారీ

ట్రై సిరీస్ ఫైనల్లో శ్రీలంక 'ఏ'తో భారత్ 'ఏ' ఢీ సంచలన ఇన్నింగ్స్‌తో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ కేవలం 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లతో 94 పరుగులు కెప్టెన్ తిలక్ వర్మ, గైక్వాడ్, అనుకూల్ రాయ్ కీలక ఇన్నింగ్స్‌లు 50 ఓవర్లలో 9 వికెట్లకు 377 పరుగులు శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు 'ఏ' సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో భారత యువ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. ముఖ్యంగా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (94; 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడిన విధ్వంసక ఇన్నింగ్స్‌తో శ్రీలంక 'ఏ' బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతడి మెరుపులకు తోడు కెప్టెన్ తిలక్ వర్మ (67), రుతురాజ్ గైక్వాడ్ (40), అనుకూల్ రాయ్ (39) కీలక ఇన్నింగ్స్‌లు ఆడటంతో భారత 'ఏ' జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 377 పరుగుల భారీ స్కోరు సాధించింది. దంబుల్లాలోని రంగిరి అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న ఈ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక 'ఏ' జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (39)తో కలిసి వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగాడు. ముఖ్యంగా సూర్యవంశీ క్రీజులోకి వచ్చినప్పటి నుంచే బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 11 బంతుల్లోనే అర్ధశతకం పూర్తిచేసి తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. అతడి ధాటికి భారత స్కోరుబోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. కేవలం 8.5 ఓవర్లకే భారత్ 132 పరుగులు చేసిందంటే సూర్యవంశీ ఏ స్థాయిలో చెలరేగాడో అర్థం చేసుకోవచ్చు. శతకం ఖాయం అనుకున్న దశలో, అతను 94 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. సూర్యవంశీ సృష్టించిన బలమైన పునాదిపై మిగతా బ్యాటర్లు రాణించారు. మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య కూడా వేగంగా ఆడి ఔటయ్యాక, రుతురాజ్ గైక్వాడ్, కెప్టెన్ తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. గైక్వాడ్ నెమ్మదిగా ఆడినా, తిలక్ వర్మ బాధ్యతాయుతమైన అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. ఆ తర్వాత కుమార్ కుశాగ్ర (36) వేగంగా ఆడాడు. చివర్లో, ఆల్‌రౌండర్ అనుకూల్ రాయ్ కేవలం 15 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 39 పరుగులు చేసి స్కోరును 370 దాటించడంలో కీలక పాత్ర పోషించాడు. ఒక దశలో 400 పరుగులు దాటేలా కనిపించినా, చివర్లో వరుసగా వికెట్లు కోల్పోవడంతో భారత్ 377 పరుగులకు పరిమితమైంది. శ్రీలంక బౌలర్లలో రవిందు ఫెర్నాండో, వనుజ సహన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. వనుజ సహన్ (2/39), విజయకాంత్ వయస్కాంత్ (0/36) మినహా మిగతా బౌలర్లందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

## టీ20 క్రికెట్‌లో కొత్త రారాజు.. గేల్ ను అధిగమించిన పొలార్డ్



టీ20 క్రికెట్‌లో క్రిస్ గేల్ రికార్డును బద్దలుకొట్టిన కీరన్ పొలార్డ్ మేజర్ లీగ్ క్రికెట్‌లో సెంచరీతో ఈ ఘనత సాధించిన విండీస్ ఆల్‌రౌండర్ 14,562 పరుగుల గేల్ రికార్డును దాటి 14,582 పరుగులతో అగ్రస్థానానికి పదేళ్లకు పైగా అగ్రస్థానంలో కొనసాగిన గేల్ ఆధిపత్యానికి ముగింపు టీ20ల్లో 10,000 పరుగులు, 300 వికెట్లు తీసిన ఏకైక ఆటగాడిగా రికార్డ్ వెస్టిండీస్ విధ్వంసకర ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు ఈ రికార్డును తన పేరిట ఉంచుకున్న సహచర ఆటగాడు క్రిస్ గేల్‌ను పొలార్డ్ అధిగమించాడు. మేజర్ లీగ్ క్రికెట్ (మీజ) 2026 సీజన్‌లో భాగంగా ఆదివారం ఈ ఘనత సాధించాడు. డల్లాస్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ తరఫున ఆడిన పొలార్డ్, అజేయ శతకంతో (100లి పరుగులు, 56 బంతుల్లో) చెలరేగాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను టీ20ల్లో తన మొత్తం పరుగుల సంఖ్యను 14,582కు పెంచుకున్నాడు. దీంతో, 14,562 పరుగులతో పదేళ్లకు పైగా (4,463 రోజులు) అగ్రస్థానంలో ఉన్న క్రిస్ గేల్ రికార్డు బద్దలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు 245 పరుగులు చేయగా, పొలార్డ్ సెంచరీ చేసినప్పటికీ ఎంఐ మ్యాచ్‌లు ఆడి ఈ మైలురాయిని చేరుకున్నాడు.

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్: భారత జట్టు ప్రకటన.. కోహ్లీ, బుమ్రా రీఎంట్రీ.. జైస్వాల్ ఔట్



ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు 15 మందితో భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు బాధ్యతలు గాయం నుంచి కోలుకున్న విరాట్ కోహ్లీ, విశ్రాంతి తర్వాత బుమ్రా పునరాగమనం కోహ్లీ రాకతో సెంచరీ చేసిన యశస్వి జైస్వాల్‌ను తప్పించిన సెలక్టర్లు గాయం కారణంగా ఐర్లాండ్ టీ20 సిరీస్‌కు వరుణ్ చక్రవర్తి దూరం ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఆదివారం ప్రకటించింది. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా జట్టులోకి పునరాగమనం చేశారు. జూలై 14న ప్రారంభం కానున్న ఈ పర్యటనకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఐపీఎల్ 2026 సందర్భంగా కండరాల గాయంతో బాధపడిన విరాట్ కోహ్లీ, ఇటీవలే ముగిసిన ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. అయితే, అతను పూర్తి ఫిట్‌నెస్ నిరూపించుకున్న తర్వాతే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ స్పష్టం చేసింది. ఇక, పనిభారం కారణంగా ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు విశ్రాంతి తీసుకున్న జస్ప్రీత్ బుమ్రా కూడా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్ పరిస్థితుల్లో భారత పేస్ దాడికి అతడు నాయకత్వం వహించనున్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై చివరి వన్డేలో సెంచరీతో అదరగొట్టిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై సెలక్టర్లు వేటు వేశారు. కోహ్లీ రాకతో అతడికి చోటు దక్కలేదు. మరోవైపు, సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు కూడా ఎంపిక కాలేదు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గాయం నుంచి కోలుకుంటున్న క్రమంలో అతను ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది. గత సిరీస్‌లో ఆకట్టుకున్న లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గుర్నూర్ బ్రార్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్‌లో భారత పర్యటన జూలై 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి వన్డేతో ప్రారంభమవుతుంది. రెండో వన్డే జూలై 16న సోఫియా గార్డెన్స్‌లో, మూడో వన్డే జూలై 19న చారిత్రక లార్డ్స్ మైదానంలో జరగనుంది. ఐర్లాండ్ సిరీస్‌కు వరుణ్ చక్రవర్తి దూరంఇదిలా ఉండగా, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐర్లాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు దూరమైనట్లు బీసీసీఐ ధ్రువీకరించింది. ఐపీఎల్ 2026లో ఎడమ కాలికి గాయపడిన అతను ప్రస్తుతం కోలుకుంటున్నాడని, పునరావాసం చివరి దశలో ఉందని బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. భారత్, ఐర్లాండ్ మధ్య టీ20 సిరీస్ జూన్ 26 నుంచి జరగనుంది. ఇంగ్లండ్ పర్యటనకు భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, గూరనూర్ బ్రార్. (లిఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుంది) ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు (సవరించిన): శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ..


Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com